జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 23, డిసెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరిని కలిసేందుకు టీడీపీ మహిళా కార్యకర్తలు పసుపు రంగు చీరలు ధరించి పెద్దఎత్తున వచ్చారు. వారంతా జై తెలుగు దేశం అని రాసి ఉన్న కళ్లజోళ్లు పెట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని చూడగానే భువనేశ్వరి కారు దిగి ఆప్యాయంగా పలకరించారు. వారు ఇచ్చిన చీర, పసుపు కుంకుమను స్వీకరించారు.

# అర్జున్‌పై ‘అల్లు’కుంటున్న అరాజకీయం!



- దానికి ఆజ్యం పోసిన అర్జున్ అనుభవరాహిత్యం
- హీరోయిజం ప్రదర్శించబోయి తెరపైకి వచ్చిన విలనిజం
- పోలీసుల అహం దెబ్బతీసిన పుష్ప
- అర్జున్‌కు కాంగ్రెస్ మినహా అన్ని పార్టీల అండ
- తాజాగా అల్లు ఇంటిపై కొడంగల్ కాంగ్రెస్ యువనేతల దాడి
- దానితో అనుమానాలన్నీ ‘కొడంగల్’ వైపే
- అర్జున్‌ను అసెంబ్లీలో ఆడేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఆ తర్వాత అల్లు ప్రెస్‌మీట్‌లో పరోక్ష ఎదురుదాడితో ముదిరిన వైనం

**మహానాడు ఫోకస్**

- అర్జున్‌కు తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా అని ప్రశ్నించిన ఏసీపీ
- ఏసీపీ వ్యాఖ్యలపై ప్రాంతీయ విద్వేషాలకు ఆజ్యం
- దిద్దుబాటుకు దిగి ఆ ఏసీపీని సస్పెండ్ చేసిన సర్కారు
- ఆ వెంటనే దాడిని ఖండిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్
- ఎన్టీఆర్ ఘాట్ స్థానంలో అసెంబ్లీ కట్టాలన్న కోమటిరెడ్డి వ్యాఖ్య
- బీఆర్ఎస్ నగర ఎమ్మెల్యేల ఆగ్రహం
- సెటిలర్ల ఆగ్రహంతో ఆ వ్యాఖ్యల ఉపసంహరణ
- రేవంత్ అస్త్రాలు సంధిస్తున్నారా? ఇస్తున్నారా అని కాంగ్రెస్ నేతల అయోమయం



(మార్తి సుబ్రహ్మణ్యం)

సినిమా హీరోలకు అనంతమైన అహం ఉంటుంది. వారంతా తమకు తాము దైవాంశసంభూతులమన్న భ్రమల్లో ఉంటారు. తమకు చట్టాలు వ ర్తించవ ని, తమదో ప్రత్యేక ప్రపంచం అని మిడిసిపడుతుంటారు. చట్టాలు సామాన్యులకే తప్ప, తమకు వర్తించవన్న భ్రమల్లో ఊరేగుతుంటారు. చుట్టూ బౌన్సర్లను కాపలాపెట్టుకుని భయంతో బతికే ధృవ‘తార’లు వాళ్లు. దానికి కారణం ప్రజలు, ప్రభుత్వాలేనన్నది నిష్ఠుర నిజం.

ఎందుక ంటే.. వారికి ఇప్పటివరకూ చట్టం చేతులు చాలా పెద్దవి. అవి ఎవరికయినా ఒకటేనని రుచి చూపడంలో విఫలమయ్యారు కాబట్టి. ఆ పని ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసి చూపించారు. దేశంలో బోలెడంత ఇమేజ్ ఉన్న యంగ్ మెగాస్టార్ అల్లు అర్జున్‌ను, కొన్ని గంటలయినా జైలులో ఉంచిన తర్వాత గానీ.. ఆయనకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్న విషయం బోధపడలేదు. అసలు సమస్య వచ్చిపడిందంతా ఈ ‘ఇగో’తేనే! లేకపోతే తన రాష్ట్రానికి సీఎం ఎవరో తెలియనంత అహంకారంతో, ఒక సెలబ్రిటీ ఉన్నారంటే.. సినిమా ప్రపంచం ఎంత మిడిసిపడుతుందో అర్ధమవు తుంది. పోనీ వారికి సమాజం పోకడ గురించి ఎవరైనా చెబుతారా అంటే అదీ లేదు. సినిమా హీరోలు నిర్వహించే



Revanth Reddy
@revanth_anumula

సినీ ప్రముఖుల ఇళ్ల పై దాడి ఘటనను ఖండిస్తున్నాను.

శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ ను ఆదేశిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు.

సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.

@TelanganaDGP
@CPHydCity

Translate post

21:28 · 22 Dec 24 · 13.3K Views

**యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్**



దౌల్తాబాద్: కొడంగల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ ప్రకటించింది. ఈ అధ్యక్ష పదవికి నలుగురు పోటీ పడ్డారు. మొత్తం 2,223 ఓట్లు పోల్ అవ్వగా రెడ్డి శ్రీనివాస్‌కు 1,942 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాడు. యువజన కాంగ్రెస్ విభాగంలో వరుసగా రెండు సార్లు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం విశేషం.

ప్రెస్‌మీట్లకు హాజరయ్యే సినిమా రిపోర్టయినా, వారికి లోకంపోకడ గురించి చెబుతారా అంటే అదీ లేదు. అక్కడ కూడా భజనే. సినిమా రిపోర్టర్లలో 80 శాతం సినిమా పీఆర్వోలే కాబట్టి, హీరోలకు చెప్పే ధైర్యం చేయరు. ఫలితంగా హీరోలు బయటకు వచ్చిన సందర్భాల్లో పొలిటికల్ రిపోర్టర్లను కూడా.. తాము చెప్పినట్లు వినే సినిమా రిపోర్టర్లే అని భ్రమపడుతుంటారు.


అయితే రాజకీయపార్టీలు పెట్టిన ఎన్టీఆర్, చిరంజీవి, పవన్ ఆ భ్రమల నుంచి తొందరగానే బయటపడ్డారు. చివరంజీవి ప్రజారాజ్యం పెట్టిన తర్వాత, ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్లకు సినిమా రిపోర్టర్లు కూడా ఎక్కువగా వచ్చేవారు. ఆ సందర్భంగా ఆయనను ‘అన్నయ్య’ అని సంబోధించడం, ఆయనకు టిప్స్ ఇచ్చే అనుకూల ప్రశ్నలు వేయడం.. పక్కనే ఉండే పొలిటికల్ రిపోర్టర్లకు చిరాకుగా ఉండేది. పవన్ జనసేన పెట్టిన చాలా ఏళ్ల వరకూ.. ఆయన నిర్వహించే ప్రెస్‌మీట్లలో జర్నలిస్టుల కంటే జనసైనికులే ఎక్కువమంది ఉండేవారు. పవన్ మాట్లాడినప్పుడల్లా పవన్‌కు జేజేలు పలకడం జర్నలిస్టులకు చిరాకేసింది. ఆ తర్వాత పద్ధతి మారిందనుకోండి. అది వేరే విషయం.

అలాగని సంధ్య థియేటర్ ఘటనలో మృతి చెందిన ఒకమహిళ, చావుబతుకులతో పోరాడుతున్న ఆమె కొడుకు దుస్థితికి, అల్లు అర్జున్ నేరుగా కారణమని చెప్పలేం. కానీ థియేటర్ వద్ద నెలకొన్న క్రౌడ్ దృష్ట్యా .. అక్కడి నుంచి వెళ్లిపొమ్మని పోలీసులు చెప్పినా వెళ్లకపోవడం, వచ్చి పోయే ముందు ఓపెన్‌టాప్‌పైకి ఎక్కి జనాలకు ముద్దులు పెట్టి.. ఆ దారుణానికి ప్రత్యక్ష కారకుడయింది మాత్రం అర్జునే అన్నది నిర్వివాదం. అందులో రెండో ముచ్చటే లేదు. అందుకు పోలీసులు విడుదల చేసిన వీడియోలే సాక్ష్యం. అసలు ఆరోజు అర్జున్ థియేటర్‌కు రాకపోతే నిండు ప్రాణాలు దక్కేవి కదా? తాను ఇరవైఏళ్ల నుంచి వస్తున్నా ఎప్పుడూ ఇలాంటి సంఘటన జరగలేదన్నది అల్లు వాదనలో నిజం లేకపోలేదు. కానీ అప్పుడు ఆయనకు ఇప్పటి ఇమేజ్ లేదు. అర్జున్ పుష్ప సినిమా హిట్ తర్వాత, దేశంలోని పదిమంది టాప్‌హీరోల

మిగతా.. 2లో

# మనవడి రికార్డ్... చంద్రబాబు ప్రశంసలు

## వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు



హైదరాబాద్, మహానాడు: మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చెస్‌లో వేగ వంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ “వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ – 175 పజిల్స్” ప్రపంచ రికార్డును సాధించాడు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుండి అధికారిక ధృవీకరణను అందుకున్నందుకు నారా కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ “చెక్‌మేట్ మారథాన్” పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుండి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాంశ్ ఈ రికార్డును సాధించగలిగాడు

### మరో 2రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం

ఇదిలావుండగా ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమి 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న

మిగతా.. 2లో

# రేవంత్ రెడ్డికి అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- మంత్రి కోమటిరెడ్డి డిమాండ్



హైదరాబాద్, మహానాడు: అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిం చారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్‌ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడు తున్నారని, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

## అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి..

# లేకపోతే తోలుతీస్తాం

- అర్జున్‌కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా?
- ఆధార్ కార్డు ఆంధ్రలో ఉందా? తెలంగాణలో ఎక్కడ ఉందో కూడా తెలియదు
- నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా?
- నువ్వు బాధితుడివా? ఏ రకంగా బాధితుడివి?
- ముద్దాయిగా ఉన్న వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టొచ్చా?
- ఇష్టం వచ్చినట్లు తిడితే రీల్స్ కట్ చేస్తాం
- మీరు ఉన్నదే.. లీజు జాగాలో
- సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ?
- అర్జున్ తీరుపై విరుచుకుడ్డ ఏసీపీ విష్ణుమూర్తి
- అల్లు అర్జున్ వర్సెస్ తెలంగాణ సర్కార్





హైదరాబాద్, మహానాడు: “ఓ సినిమా యాక్టర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టారు. ఆ ఘటన ఒక యాక్సిడెంట్ అని, అందుకు ఎవరూ కారకులు కారని చెప్పారు. ఆయనపై ఎవరికీ పగ లేదు. కానీ ఆయన చేసే పనులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉన్నాయా, లేదా అనేది చూసుకోవాలి. ఆయనేమీ పాలుతాగే పిల్లవాడు కాదు. 40 ఏళ్లు పైబడిన వ్యక్తి. ఎంత జాగ్రత్తగా ప్రవర్తించాలి, ఎంత హుందాగా వ్యవహరించాలి? ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి అని ప్రశ్నించారు.

అల్లు అర్జున్ బాధ్యత పౌరుడిగా ప్రవర్తించలేదని, సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల తోపులాటతోనే మహిళ చనిపోయిందన్నారు. బౌన్సర్లతో దౌర్జన్యం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్లేసులలో సెలబ్రెటీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పోలీసులు తమ విధులను సరిగానే వ్యవహరించారని, పోలీసులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని, పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

అధికారులను ఇష్టం వచ్చినట్లు

మిగతా.. 2లో



అర్జున్ నివాసంపైకి రాళ్లు, టమాటాలు

3లో



27న విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

3లో



కూటమి విజయంలో ఎన్నారైల పాత్ర ప్రశంసనీయం

4లో



అన్నదాతాలారా.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదిరించండి

4లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, డిసెంబర్ 2024

# మనవడి రికార్డ్... చంద్రబాబు ప్రశంసలు



## దేవాన్ష్ మెరుగువేగాన్ని కళ్లారా చూశాను

పిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ... "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. క్రీడను ఉత్సాహంగా స్వీకరించాడు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి ప్రేరణ పొందాడు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అన్నారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన ఆయన మానసిక చురుకుదనం అపారం. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.

(మొదటిపేజీ తరువాయి..)

అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక.సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో మన పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారన డానికి దేవాన్ష్ నిదర్శనం

# అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.. లేకపోతే తోలుతీస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

తిడితే రీల్స్ కట్ చేస్తామంటూ ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద అవాకులు చెవాకులు పేలుతున్నా రని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడు తున్నారని ఫైర్ అయ్యారు.

అల్లు అర్జున్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడ తీస్తామని, మీరు ఉన్నదే లీజు జాగాలో. జూబ్లీహిల్స్ ఏరియాలో మీకు అంత పెట్టి డబ్బులు ఎక్కడివని విష్ణుమూర్తి ప్రశ్నించారు.

అప్పట్లో ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలని మీకు భూములు ఇచ్చారని, వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ? అని నిలదీశారు. ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని, ఇన్ని కోట్లు పెట్టి సినిమాలు తీయమని మేము బ్రతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అంటూ ప్రశ్నించారు.

పోలీస్ అధికారులు నాకు చెప్పలేదు అంటున్నావు. నీకు ఎందుకు చెప్పాలి. నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా? నువ్వు మామూలు పౌరుడివి. నీకు ఆధార్ కార్డు ఆంధ్రలో ఉందా? తెలంగాణలో ఎక్కడ ఉందో కూడా తెలియదన్నారు. అసెంబ్లీలో నీవల్ల గంట సమయం పోయింది. నీ గురించి మేము ఎందుకు బాధపడాలన్నారు. తెలంగాణ సమాజం సౌమ్యులు కాబట్టి మీరు ఇంకా ఇక్కడ నాటకాలు చేస్తున్నారంటూ స్పందించారు.

మీడియాతో మాట్లాడిన విష్ణుమూర్తి ఇంకా ఏమన్నారంటే.. ఒక సెలెబ్రిటీగా ఉన్న వ్యక్తి చట్టాల గురించి, తన పరిధి గురించి తెలుసుకోవాలి? అసలు ముద్దాయిగా ఉన్న వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టొచ్చా? ఆ అధికారం ఉందా? ఆయన రిమాండ్ ఖైదీ. బెయిల్ పై బయట ఉన్నారు. ప్రెస్ మీట్ పెట్టే అధికారం ఆయనకు ఉందో లేదో నాకు తెలియదు. ఆయనకే తెలియాలి. తాను, దర్శకుడు సుకుమార్, మరొకరు కలిసి కొంత మొత్తం బాధిత కుటుంబానికి ఇవ్వాలనుకుంటున్నట్టు చెప్పారు. ఈ చర్య పరోక్షంగా బాధితులను ప్రలోభానికి గురిచేసినట్టే అవుతుంది.

నిన్న ఆయన కళ్లలో నాకు ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదు. ఈ పదిహేను రోజుల నుంచి సక్సెస్ మీట్ లు పెట్టుకోలేకపోతున్నాననే బాధే కనిపించింది తప్ప, ఆయనలో ఎలాంటి విచారం లేదు. ఆయన తన ఇంటిని ఒక ఫంక్షన్ హాల్ లాగా మార్చేసి వచ్చేవాళ్లు, పోయేవాళ్లతో ఆయన చాలా హ్యాపీగా గడిపేస్తున్నాడు.

చట్టం ఎప్పుడూ బాధితుల పక్షానే ఉంటుంది. మరి నువ్వు బాధితుడివా? ఏ రకంగా బాధితుడివి? బాగా పైసలు సంపాదించుకుని, లెక్కలు చూసుకుంటున్నావు. నీపై ఎవరైనా వ్యాఖ్యలు చేసినప్పుడు ప్రెస్ మీట్లు పెడుతున్నావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే అల్లు అర్జున్ వర్సెస్ తెలంగాణ సర్కార్ అన్నట్టుగా తయారైంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం పై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేయగా, అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి బదులిచ్చారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమం

## ● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ, మహానాడు:** కూటమి పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు తెలిపారు. సంక్షేమంతో పాటు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో నిస్సహాయులకు అండగా నిలవడం ఎంతో సంతోషం, సంతృప్తిని ఇస్తోందన్నారు. స్థానిక వినుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నలుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6లక్షల విలువైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సంద ర్భంగా జీవీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చివరి లబ్ధిదారులకు వరకు కూడా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించి నట్టు తెలిపారు.




# ఆలపాటి రాజాని గెలిపించుకునే బాధ్యత అందరూ తీసుకోవాలి

## ◆ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:** ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా స్థానిక వివాహ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన పట్టా భద్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి గ్రామీణ





అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పట్టాభద్రులను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడుతూ.. పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన ఆలపాటి రాజాని గెలుపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామ కృష్ణుడు, పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, జీవి ఆంజనేయులు, మొహమ్మద్ నసీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్‌పై 'అల్లు'కుంటున్న అరాజకీయం!

(మొదటిపేజీ తరువాయి..)

జాబితాలో చేరిపోయారు. కాబట్టి జనంలో క్రేజ్ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. అందువల్ల పబ్లిక్‌మూడ్‌ను గమనించి, పోలీసుల సూచనలు గౌరవించాల్సిన బాధ్యత అల్లుదే. ఎందుకంటే ఆయన ముందు పౌరుడు. ఆ తర్వాతనే హీరో కాబట్టి! ఈ దేశంలో హీరోలు, రాజకీయనాయకులు, లాయర్లు, జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాలు- మినహాయింపులు ఇంకా లేనందున, అవి వచ్చేవరకూ చట్టాన్ని గౌరవించాల్సిందే.

ఆ మాటకొస్తే హీరోలు, రాజకీయ నేతలను చూసేందుకు వచ్చేవారి ప్రాణాలు పోవడం అర్జున్‌తోనే మొదలుకాలేదు. అంతకుముందు అనేకమంది హీరోలు, పార్టీలు, ప్రభుత్వం నిర్వహించిన సభల్లో తొక్కిసలాట జరిగి బాల్చీతన్నేసిన అభాగ్యులు బోలెడు. పార్టీల సభలకు తిరిగి వెళుతూ మధ్యలో ప్రమాదాలు జరిగి చనిపోయిన సందర్భాలు అనేకం.

చిరంజీవి ప్రజారాజ్యం ప్రకటించిన తిరుపతి సభలో జరిగిన తొక్కిసలాటలో.. అక్కడికి వెళ్లిన నా లాంటి జర్నలిస్టులు, వేదిక కింద దూరి బయటపడి ప్రాణాలు దక్కించుకున్న ఘటనలు అనేకం. అందాకా ఎందుకు? తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఇవ్వకపోవడానికి సోనియానే కారణమంటూ, అనేక మంది సూసైడ్ నోట్ పెట్టి మరీ చనిపోవడాన్ని విస్మరించకూడదు. నారాయణ, శ్రీ చైతన్య కాలేజీ వంటి కార్పొరేట్ కాలేజీల్లో యాజమాన్య వేధింపులకు తాళలేక చనిపోతున్నామంటూ, లేఖ రాసిమరీఅనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

అందాకా ఎందుకు? తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామంలో సాయిరెడ్డి అనే వృద్ధ మాజీ సర్పంచ్, సీఎం సోదరులు తన ఇంటికి దారిలేకుండా గోడ కట్టినందుకు మనస్తాపానికి గురయి ఆత్మహత్య చేసుకున్నారు. అందులో సీఎం సోదరుల పేర్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరి ఆ ప్రకారంగా చట్టం తన పని తాను చేసుకుని పోతే.. ఆ చావులకు కారకులైన అందరిమీద చర్యలు తీసుకోవడమే న్యాయం కదా? మరి ఏదీ ఆ న్యాయం? బహుశా అర్జున్ కోసం వాదించే ఖరీదైన లాయర్ల ధీమా కూడా అదే కావచ్చు.

సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ చేసిన ప్రకటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు పరిశీలిస్తే.. ఇందులో అరాజకీయం ఉన్నట్లు అనుమానాలు తలెత్తక తప్పవు. సభలో అర్జున్ వైఖరిని తూర్పారపట్టిన సీఎం రేవంత్.. మొత్తం సినిమా పరిశ్రమనే హెచ్చరించినట్లు అర్థమవుతుంది. అంతకు ముందు పదేళ్లపాటు కేటీఆర్ చుట్టూ ప్రదక్షణలు చేసిన సినిమా పెద్దలు, రేవంత్‌ను పెద్దగా ఖాతరుచేయడం లేదన్న చర్చ.. సోషల్‌మీడియాలో విస్తృతంగా, విశృంఖలంగా జరిగింది.

అందుకే కేటీఆర్‌కు సన్నిహితుడైన నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను నేలకూల్చారన్నది ఒక వాదన. ఇప్పుడు పుష్ప ఫంక్షన్‌లో అర్జున్ తన పేరు మర్చిపోవడాన్ని ప్రతిష్ఠగా తీసుకున్న రేవంత్.. సంధ్య థియేటర్‌లో దొరికిన అర్జున్‌ను దొరకపుచ్చుకుని, జైలు పంపించడం ద్వారా.. తెలంగాణ సీఎం పేరును జీవితాంతం తెలుసుకునేలా చేశారన్నది సోషల్‌మీడియాలో వెల్లువెత్తిన వ్యాఖ్యల సారాంశం. నిజం నారాయణుడికెరుక?

అదే సమయంలో అర్జున్ వ్యవహారశైలి, జైలు నుంచి విడుదల తర్వాత ఆయన ఇంట్లో జరిగిన సంబరాలతోపాటు.. అర్జున్‌ను పరామర్శించిన పెద్దలు, చావుతో పోరాడుతున్న చిన్నారిని ఎందుకు పరామర్శించరు? అతడిది ప్రాణం కాదా? పేదవారి ప్రాణాలకు 25 లక్షల ఖరీదు కడతారా? అంటూ సోషల్‌మీడియా రేవంత్‌కు దన్నుగా నిలబడి చెలరే గడం చూసిందే.

అర్జున్ అరెస్టు తర్వాత ఉప్పు-నిప్పుగా ఉండే బీజేపీ-బీజేపీ.. ఒకేతాటిపై- ఒకేస్వరంలో రేవంత్ సర్కారుకు వ్యతిరేకంగా గళం విప్పడమే విచిత్రం. అసలు ఈ అంశంలో రాజకీయ పార్టీలకు ఏం సంబంధమో అర్థం కాదు. రెండు పార్టీలూ పోటీలుపడి మరీ 'అల్లు'కు పోవడం ఇంకా విచిత్రం. పోనీ అర్జున్‌కు చిరంజీవి-పవన్ లింకు ఉందనుకుంటే.. అసలు వాళ్లిద్దరు ఇప్పటివరకూ అర్జున్ అరెస్టును ఖండించిందే లేదు. దీన్నిబట్టి.. అర్జున్ మున్నూరుకాపు కాబట్టి, తెలంగాణలో వారిని మెప్పించేందుకు బీజేపీ-బీఆర్ఎస్ పోటీ రాజకీయాలు చేస్తున్నాయన్న అనుమానాలను కొట్టివేయలేం.

అర్జున్ అరెస్టు విషయంలో మున్నూరు కాపు వర్గానికి చెందిన కేంద్రమంత్రి బండి సంజయ్, అత్యుత్సాహం ప్రదర్శించడం బహుశా అందుకే కావచ్చున్నది కొందరి వాదన. బహుశా ఈ కారణంతోనే ఆంధ్రాలో అటు జగన్ కూడా, కాపుల కోసం అర్జున్ అరెస్టును ఖండించి ఉండవచ్చేమో అన్నది మరికొందరి అనుమానం. అటు రేవంత్ కూడా తన భార్యకు బంధువైనప్పటికీ.. అర్జున్‌కు బీజేపీ-బీఆర్ఎస్ దన్నుగా నిలబడటం కూడా నచ్చకపోయి ఉండవచ్చు.

తాజాగా అర్జున్ ఎపిసోడ్‌లో, ప్రాంతీయ విద్వేషాలు ప్రారంభం కావడం ఆందోళనకరం. విష్ణుమూర్తి అనే ఓ ఏసీపీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. అర్జున్ ఆధార్ కార్డు ఆంధ్రాలో ఉందా? తెలంగాణలో ఉందా? ఓవరాక్షన్ చేస్తే తొక్కినారతీస్తాం. మా తెలంగాణ పౌరులు మంచివారు కాబట్టే వదిలేశారంటూ చేసిన వ్యాఖ్యలపై, హైదరాబాద్‌లోని సీమాంధ్రులు భగ్గుమన్నారు. అసలు ఆంధ్రావారిని వ్యతిరే కించే బీఆర్ఎస్ పార్టీనే, అర్జున్‌కు మద్దతునిస్తుంటే.. గత ఎన్నికల్లో రేవంతుపై అభిమానంతో కాంగ్రెస్‌ను గెలిపించిన సెటిలర్లు, ప్రభుత్వంలోని ఒక పోలీసు అధికారి ఆవిధంగా బహిరంగ హెచ్చరికలు జారీ చేయడాన్ని టజీర్ణించుకోలేకపోతున్నారు.

టీడీపీలో సుదీర్ఘకాలం పనిచేసిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నారన్న అభిమానంతోనే, గత ఎన్నికల్లో సెటిలర్లు కాంగ్రెస్‌కు జైకొట్టారు. దానికితోడు జగన్‌కు కేసీఆర్ మద్దతునిస్తున్నారన్న ఆగ్రహం కూడా వారి నిర్ణయానికి మరో కారణం. అర్జున్‌కు ఆధార్ కార్డు తెలంగాణలో ఉందా? ఆంధ్రాలో ఉందా అని ప్రశ్నించడం ద్వారా, ప్రాంతీయ విద్వేషాలకు బీజం వేసే ప్రయత్నమేనన్నది సెటిలర్ల ఆగ్రహం. ఎవరి ప్రోత్సాహం లేకుండా ఒక పోలీసు అధికారి ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఎలా మాట్లాడగలుగుతారన్న సందేహం ఎవరికైనా రావడం సహజం.

దానితో దిద్దుబాటుకు దిగిన రేవంత్ సర్కారు.. ఆవిధంగా మాట్లాడిన ఏసీపీని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. సంధ్య థియేటర్ ఘటనతో సంబంధం లేని పోలీసు సిబ్బంది, స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ స్వయంగా ట్వీట్ చేయడం ప్రస్తావనార్హం.

అంతకు కొన్ని గంటలముందు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడి కూడా, తెలంగాణలో శాంతిభద్రతలను ప్రశ్నార్థకం చేసింది.




వీవీఐపీలు నివసించే ప్రాంతాల్లోనే మనుషులకు రక్షణ లేదని తేల్చిన ఆ ఘటన, పోలీసుల సమర్థకు సహజంగా సవాలు విసిరింది. అల్లు అర్జున్‌ను హెచ్చరిస్తూ ఇప్పటికే పలువురు బహిరంగంగా మాట్లాడుతున్న నేపథ్యంలో, ఆయన ఇంటివద్ద ఉండాల్సిన పోలీసులు.. ఘటన జరిగిన తర్వాత.. అనేక పూలకుండీలు పగిలిన తర్వాత రంగప్రవేశం చేసి, ఆందోళన కారులను కారెక్కించుకుని వెళ్లిపోవడమే విచిత్రం.

అయితే..అర్జున్ ఇంటిపై దాడి చేసిన యువకిశోరాలకు, స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన.. కొడంగల్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ నాయకత్వం వహించారన్న సోషల్‌మీడియా వార్తలే దిగ్భ్రాంతికరం. ఆయన వికారాబాద్ నుంచి 2019లో కాంగ్రెస్ జడ్పీటీసీగా పోటీ చేశారు. దానితో ఈ ఘటనతో రేవంత్ ప్రమేయం లేకపోయినా.. ఆ దాడి వెనుక రేవంత్ ఉన్నారన్న విపక్షాల ఆరోపణలకు బలం చేకూర్చడం సహజం. తమ నేత రేవంత్ అసెంబీలో చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా అర్జున్, ఆయన తండ్రి అరవింద్ ఖండించడాన్ని తట్టుకోలేని కొడంగల్ యువకిశోరాలు, కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో.. కొడంగల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి, అర్జున్ ఇంటిపై దాడి చేసి ఉండవచ్చు. మరి దానిని నిఘా దళాలు ముందుగా కనిపెట్టకపోవడమే ఆశ్చర్యం. అయితే.. ఒక సీఎంకు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడకూడదా? మాట్లాడితే వారిపై దాడులు చేసేంత అప్రజాస్వామ్యపాలనలో ఉన్నామన్న సోషల్‌మీడియా సైనికుల ప్రశ్నలు ప్రజల్లోకి వెళ్లి, చర్చకు తెరలేపడం ప్రమాదకర సంకేతాలే.

ఇదేదో తన కొంప కొల్లేరు చేసేదిలా ఉందన్న ముందు చూపుతో.. ఆ దాడిని ఖండిస్తూ, రేవంత్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఒక ఘటనపై స్పందించడం అంటే, ఆయనలో ఆందోళన మొదలయిందన్న సంకేతం ఆ ట్వీట్ స్పష్టం చేస్తోందన్నది రాజకీయ విశ్లేషకుల వ్యాఖ్య.

అయినప్పటికీ, అర్జున్ ఇంటిపై దాడికి నాయకత్వం వహించిన రెడ్డి శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కొడంగల్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారని, ఆయన గతంలో వికారాబాద్ కాంగ్రెస్ జడ్పీటీసీగా పనిచేశారన్న వార్త, అప్పటికే సోషల్‌మీడియాలో గాలికంటే వేగంగా జనంలోకి వెళ్లింది. దానికి సంబంధించిన ఫొటోలు, పత్రికా ప్రకటనలు సోషల్‌మీడియాలో వైరల్ అవడం రేవంత్‌కు వ్యక్తిగతంగా ఇబ్బందికరమే. అంటే ఇక రేపటినుంచి ఈ దాడి వెనక రేవంత్ లేదా ఆయన సోదరులున్నారన్న ఆరోపణల వర్షం మొదలుకావచ్చున్నమాట. రాజధాని నగరంలోనే శాంతిభద్రతలకు దిక్కులేదన్న సంకేతాలు వెళితే.. పోయేది సర్కారు పరువే.

మొన్నటికి మొన్న.. సచివాలయం పక్కనే ఉన్న ఎన్టీఆర్ ఘాట్ స్థానంలో అసెంబ్లీ నిర్మించాలన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రకటన,సెటిలర్ల ఆగ్రహానికి దారితీసింది. దానిపై హైదరాబాద్‌లోని సెటిలర్ల సంఘాలు కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డాయి.

బీఆర్ఎస్ నగర ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కృష్ణారావు, వివేకానంద కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఎన్టీఆర్ ఘాట్‌పై చేయి వేయాలని హెచ్చరించారు.

అసలు పదేళ్లు కేసీఆర్ సర్కారే దాని జోలికి పోని క్రమంలో, కాంగ్రెస్ అంత ధైర్యం ఎలా చేస్తుందన్న విస్మయం వ్యక్తమయింది. దానితో దిద్దుబాటుకు దిగిన కోమటిరెడ్డి.. తాను అలా అనలేదని, తన వ్యాఖ్యలు వక్రీకరించారని మాటమార్చాల్సి వచ్చింది. తాను సచివాలయం పక్కనే అసెంబ్లీ ఉంటే బాగుంటుందని మాత్రమే అన్నానని వివరణ ఇచ్చుకున్నారు.

అయితే దీనిపై రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం ప్రస్తావనార్హం. తాజా పరిణామాల నేపథ్యంలో.. అసలు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యర్థులపై అస్త్రాలు సంధిస్తున్నారా? వారికి తానే అస్త్రాలు అందిస్తున్నారా? అన్న అయోమయం కాంగ్రెస్ నేతల్లో నెలకొంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 23, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 23, డిసెంబర్ 2024

# తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బ

- ఎన్ఆర్ఐ బీఆర్ఎస్, జాగృతి, వివిధ తెలంగాణ ఎన్ఆర్ఐ సంస్థల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్:** తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని, ఆ చర్యను తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి... తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని, ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్ లైన్ సమావేశంలో అనేక దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అటువంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, అంత అవసరం ప్రభుత్వానికి ఎందుకని అడిగారు. ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.

ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి పట్ల ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా అని ప్రశ్నించారు.

బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు



రావడానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎంతగానో కృషి చేశారని ఎన్నారై నాయకులు అన్నారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ ఆన్ లైన్ సమావేశంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లోని నలుగురికీ 'గిన్నిస్‌బుక్'లో స్థానం

- గిన్నిస్ రికార్డుల కుటుంబం
- చైనాలో స్థిరపడ్డ అనకాపల్లి వాసుల ఘనత

**చైనా:** ఒకే కుటుంబానికి చెందిన నలుగురూ 'గిన్నిస్‌బుక్'లో స్థానం సంపాదించారు. నలుగురికీ స్ఫూర్తినిచ్చే దీక్ష, పట్టుదలగల ఆ కుటుంబం ప్రస్తుతం చైనాలో ఉంటోంది. జిల్లా కేంద్రమైన అనకాపల్లికి చెందిన కొణతాల విజయ్‌కి నృత్యం అంటే ఎంతో ఇష్టం. కొన్నాళ్లు కొరియోగ్రాఫర్‌గా పని చేశారు. యోగాలోనూ ప్రావీణ్యం సంపాదించారు. విజయ్ భార్య జ్యోతి కూడా యోగాలో సాధన చేశారు. 2014లో చైనాకు వెళ్లి.. అక్కడ యోగా, డ్యాన్స్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. యోగాలో ప్రయోగాలు చేయడం మొదలు పెట్టారు. 2012లో విజయ్ అష్టవక్రాసనం 22 నిమిషాలు, మయూరాసనం 2 నిమిషాలు, బాకాసనం 3 నిమిషాలపాటు వేసి తొలుత గిన్నిస్‌బుక్ రికార్డు సాధించారు. ఆ స్ఫూర్తితో జ్యోతి నిండు గర్భిణిగా ఉన్నప్పుడు అత్యధిక యోగాసనాలు వేయడం, కూర్మాసనాన్ని ఏకధాటిగా 10 నిమిషాలు వేసి గిన్నిస్ రికార్డులో తన పేరు నమోదు చేసుకున్నారు.

వీరి 14 ఏళ్ల కుమార్తె జస్మిత ఒంటికాలితో నిమిషానికి 160 సార్లు స్కిప్పింగ్ చేసి 2024 జూన్‌లో గిన్నిస్‌బుక్ రికార్డు సాధించారు.ఐదేళ్ల కుమారుడు శంకర్ ట్రాంపొలిన్‌పై ఎగురుతూ నిమిషానికి 129 సార్లు స్కిప్పింగ్ చేసి ఈ ఏడాది నవంబరులో రికార్డు సాధించారు.




# ఢిల్లీలో టీడీపీ తొలి సభ్యత్వ డ్రైవ్‌కి అఖండ స్పందన

**న్యూఢిల్లీ:** తెలుగు దేశం పార్టీ (టీడీపీ) ఈరోజు ఢిల్లీలో తన మొట్టమొదటి సభ్యత్వ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. దీనికి మద్దతుదారులు మరియు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మాసోనిక్ సెంటర్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి దేశ రాజధానికి వలస వచ్చిన ప్రజలలో టీడీపీ ప్రభావం పెరుగుతోందని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీలో టీడీపీ నాయకుడు కృష్ణ మోహన్ ఆలపాటి హాజరై ప్రసంగించారు మరియు పార్టీ పురోగతి మరియు అభివృద్ధి దార్శనికతను నొక్కి చెప్పారు. తెలుగు



టీడీపీ కార్యాలయ కార్యదర్శి ఎన్ సత్యనారాయణ నేతృత్వంలోని దేశం పార్టీ పార్లమెంటరీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని ఆలపాటి స్వాగతించారు, టీడీపీతో వారి శాశ్వత సంబంధాన్ని మరియు ప్రజలకు సేవ చేయాలనే దాని లక్ష్యాన్ని హైలైట్ చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయ కత్వాన్ని ప్రశంసించారు. ఆయన ముందుచూపుతో కూడిన విధానాలు మరియు పాలన లెక్కలేనన్ని మందిని పార్టీ వెనుకకు చేర్చడానికి ప్రేరేపించాయి.

ఈ కార్యక్రమంలో గణనీయమైన సంఖ్యలో హాజరైన వారు తమను తాము సభ్యులుగా నమోదు చేసుకున్నారు, ఇది టిడిపి వృద్ధి మరియు శ్రేయస్సును నడిపించే సామర్థ్యంపై వారి నమ్మకాన్ని పునరుద్ఘాటించింది. ఆంధ్రప్రదేశ్ దాటి తన పరిధిని విస్తరించడంతో తెలుగు దేశం పార్టీకి సభ్యత్వ డ్రైవ్



ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. తమ మద్దతుదారులు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా వారితో కనెక్ట్ అవ్వడానికి మరియు తమ దార్శనికతను విశ్వసించే వారిలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి టిడిపి నిబద్ధతను ఈ సమావేశం ప్రతిబింబిస్తుంది.

ఈ చొరవ తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ప్రజా దరణను మరియు భారతదేశం అంతటా తెలుగు మాట్లాడే వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చే సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. పురోగతి మరియు సమగ్రతపై దృష్టి సారించి, టిడిపి ప్రజా-కేంద్రీకృత రాజకీయ శక్తిగా తన పునాదిని బలోపేతం చేస్తూనే ఉంది.



**అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డులో జరిగిన ప్రమాదంలో 150 గొర్రెలు మృతి చెందాయి. పులిపాడు వద్ద ట్రావెల్ బస్సు దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. ప్రమాదంలో గాయపడిన గొర్రెల కాపరికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఘటనపై కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మంత్రి మాట్లాడారు.**



**గుంటూరు జిల్లాలోని రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. సీఎం, డిప్యూటీ సీఎం, పురందరేశ్వరిలకు పోస్ట్ కార్డులు పంపారు.**

# 27న విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

- పార్టీ కేంద్ర కార్యాలయంలో 'వైయస్ఆర్ సిపి పోరుబాట' పోస్టర్ ఆవిష్కరణ
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు
- చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని వినతిపత్రాల సమర్పణ
- తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేష్, మేరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాసరావు

**తాడేపల్లి:** రాష్ట్రంలో జరుగుతున్నది చంద్రబాబు పాలన కాదని... చంద్రబాదుడు పాలన అని వైయస్ఆర్సిపి నేతలు మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ద్వారా రాష్ట్ర ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్లు భారాన్ని మోపడం దుర్మార్గమని అన్నారు. దీనికి నిరసనగా వైయస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వైయస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు మేరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఆ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనను ఎండగట్టారు.

ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. దీనిలో భాగంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపుదల ఉండదు అని ప్రజలను నమ్మించాడు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారంను ప్రజలపై మోపుతున్నారు.

గతంలోనూ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను అనేక కష్టాలకు గురి చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉంది. ఆనాడు విద్యుత్ చార్జీలతో నలిగిపోతున్న ప్రజలకు, రైతులకు అండగా స్వర్గీయ వైయస్ఆర్ పెద్ద ఎత్తున ఉద్యమించారు. చంద్రబాబు ఆ ఉద్యమాన్ని కర్కశంగా అణిచివేసేందుకు ఏకంగా రైతులపై పోలీసులతో కాల్పులు చేయించి, రక్తపాతానికి కారణమయ్యాడు. నేడు రాష్ట్రంలో మరోసారి చంద్రబాబు వల్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేక ప్రజల నడ్డి విరుగుతోంది. ప్రజలకు అండగా




వైయస్ఆర్ సిపి ఈనెల 27న తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపడంతో పాటు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.

ప్రజలపై చంద్రబాదుడు కార్యక్రమాన్ని వైయస్ఆర్ సిపి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాదు, వారి కష్టాలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోయి, కొనేవారు లేక మద్దతుధర లభించక అల్లాడుతున్న రైతులకు అండగా వైయస్ జగన్ చేసిన ఆందోళనలతో ప్రభుత్వం కళ్ళు తెరిచింది.

ఇప్పుడు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలను పెంచడం, గతంలో వైయస్ జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు సరైన గుణపాఠం నేర్పుతాం. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఈనెల 27న విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలి.

ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీల మోత ఉండదు అని ప్రజలను నమ్మించిన చంద్రబాబు.. నేడు దానికి విరుద్ధంగా కరెంట్ చార్జీలను పెంచాడు. చంద్రబాబు దిగివచ్చి, కరెంట్ చార్జీల భారంను ఉపసంహరించుకునే వరకు వైయస్ జగన్ నేతృత్వంలో వైఎస్ఆర్సిపి ఉద్యమిస్తూనే ఉంటుంది. ప్రజల గళంగా ఈ ప్రభుత్వంపై వత్తిడి తెస్తుంది. ప్రజల ఆవేదనకు అండగా నిలుస్తుంది. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.

# అర్జున్ నివాసంపైకి రాళ్లు, టమాటాలు

- పూలకుండీలు ధ్వంసం
- అల్లు అర్జున్ నివాసం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన
- ఖబడ్దార్ అర్జున్..
- రేవతి మరణానికి అర్జున్ కారణం అంటూ నినాదాలు

**హైదరాబాద్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాలు అల్లు అర్జున్ నివాసం ఎదుట ఆందోళన చేపట్టాయి. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఖబడ్దార్ అల్లు అర్జున్ అంటూ కూడా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు, అల్లు అర్జున్ నివాసంపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. రాళ్లు తగిలి అల్లు అర్జున్ నివాసంలోని పూలకుండీలు ధ్వంసమయ్యాయి. ఉద్రిక్తతల



నేపథ్యంలో, అల్లు అర్జున్ నివాసం వద్ద భద్రతను పెంచారు. అల్లు అర్జున్ నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# మంత్రిగా వున్న అంబేద్కర్‌ను కాంగ్రెస్ రాజీనామా చేయించింది

- దేశ విద్రోహ శక్తులుగా రాహుల్, ప్రియాంక తయా రయ్యారు
- అంబేద్కర్ ఆశయాలను పాటించేది బీజేపీ మాత్రమే
- కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పరాకాష్ట
- సభ్యసమాజం తల దించునేలా రాహుల్ ప్రవర్తన
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ

**విజయవాడ:** 75 సం స్వతంత్ర భారత దేశంలో ఎప్పుడూ చూడనటువంటి దారుణాలు గత వారం పార్లమెంట్ లో చూసాము. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ ఎప్పుడూ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ను అవమానిస్తూనే ఉంది. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ వ్యతిరేకులుగా తయారయింది.

అంబేద్కర్ కి, రిజర్వేషన్లకి, ఓబీసీ లకు, పేదల పథకాలకు గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకులు. కుటిల రాజకీయాలతో దేశాన్ని ఎప్పుడూ మేమే పాలించాలి అని కాంగ్రెస్ చూస్తోంది. భారత దేశం ఆక్రమణకు గురి అయింది కాంగ్రెస్ వలన కాదా? రాజ్యాంగం అంటే రాహుల్ గాంధీ కి తెలుసా? గతంలో లోక్ సభ ఎన్నికలలో కూడా మోడీ, అమిత్ షా మాటలను AI ద్వారా మార్ఫింగ్ చేశారు. ఇప్పుడు అమిత్ షా వీడియో చూపించి బీజేపీని బూచిగా చూపించడాన్ని ఖండిస్తున్నాం.

అంబేద్కర్‌ను ఎన్నికలలో ఓడించినది కాంగ్రెస్ నేతలు కాదా? నెహ్రూ, ఇందిరాగాంధీ కి భారతరత్న స్వయంగా ప్రకటించుకుని, రాజ్యాంగ నిర్మాతకు మాత్రం భారతరత్న ఇవ్వకుండా అవమానించారు. 1990లో బీజేపీ సహకారంతో ఏర్పడిన ప్రభుత్వం అంబేద్కర్ గారికి భారతరత్న ఇచ్చింది. పార్లమెంట్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కూడా కాంగ్రెస్ సహకరించలేదు అంబేద్కర్ గారి 100 జయంతిని కూడా కాంగ్రెస్ తిరస్కరించింది. తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద వేలాది మెమోరియల్లు ఏర్పాటు చేసుకున్న గాంధీ కుటుంబం, అంబేద్కర్ గారి గుర్తుగా ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేదు.




నరేంద్ర మోదీ అంబేద్కర్ గారి విలువ మరింత పెరగడం కోసం పంచ తీర్థాలను స్థాపించారు. నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా మోదీ ప్రకటించారు. దేశ విద్రోహ శక్తులుగా రాహుల్, ప్రియాంక తయారయ్యారు. మంత్రి గా వున్న అంబేద్కర్ ను రాజీనామా చేయించినది నాటి కాంగ్రెస్ పెద్దలు. అంబేద్కర్ ఆశయాలను పాటించేది బీజేపీ మాత్రమే బీజేపీ సిద్ధాంతమే .అంత్యోదయ.

దేశ విభజనకు కారణమై, లక్షలాది మందిని బలి తీసుకున్న కాంగ్రెస్, సిక్కులను వూచకోత కోసిన కాంగ్రెస్ పార్టీ హక్కుల గురించి మాట్లాడుతోంది. దేశంలో ఎమర్జెన్సీ తెచ్చి వేలాదిమందిని జైళ్ల పాలు చేసిన ఇందిరా గాంధీ వారసులు నేడు రాజ్యాంగం, హక్కులు గురించి మాట్లాడుతున్నారు.

ఓబీసీ రిజర్వేషన్ లకు వ్యతిరేకించిన రాజీవ్ గాంధీ కాదా? మోదీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను కాపాడుతున్నారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లు తీసుకొచ్చింది బీజేపీ అని తెలుసుకోవాలి. బీజేపీ నాయకుల పై కాంగ్రెస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేయడం ఖండిస్తున్నాం. సాటి మహిళా ఎంపీనీ రాహుల్ గాంధీ తూలనడడం మహిళా నేతగా ఖండిస్తున్నాం. మరొక ఇద్దరు ఎంపీ లపై రాహుల్ చేసిన దాడిని ఖండిస్తున్నాం. సభ్య సమాజం తల దించునేలా రాహుల్ ప్రవర్తన.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, డిసెంబర్ 2024

## సంధ్య థియేటర్ దరఖాస్తును తిరస్కరించాం

- అర్జున్ వాహన వీడియోను విడుదల చేసిన సీపీ ఆనంద్
- డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులతో మాట్లాడించిన కమిషనర్

హైదరాబాద్: అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని అయితే, అనుమతి లేదన్న విషయాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు చెప్పారో, లేదో తెలియదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల ఈ సందర్భంగా చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా? అని ప్రశ్నించారు.

సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజున విధుల్లో ఉన్న పోలీసు అధికారులతోనూ సీపీ తన ప్రెస్ మీట్లో మాట్లాడించారు.

అక్కడున్న రెండు థియేటర్లకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నందున అల్లు అర్జున్ ను రావొద్దని చెప్పామని, ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో తాను కూడా చనిపోతానేమో అనుకున్నానని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. తొక్కిసలాట విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ కు తెలియజేశామని, ఓ



మహిళ చనిపోయింది, బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని చెప్పామని వివరించారు.

కానీ, అల్లు అర్జున్ వద్దకు మేం వెళ్లేందుకు ఆ మేనేజర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అక్కడ్నించి వెళ్లి పోకుంటే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పామని, అయినప్పటికీ వినిపించుకోలేదని, సినిమా మొత్తం చూసి వెళ్లడానికే అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. దాంతో, డీసీపీ వెళ్లి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

మొత్తానికి నిన్న అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌కు సమాధానంగా సీపీ ప్రెస్‌మీట్ పెట్టినట్లు కనిపిస్తోంది.

## అల్లు అర్జున్ యాక్షన్..కేటీఆర్ డైరెక్షన్

- అల్లు అర్జున్ మాట్లాడిన స్క్రిప్ట్ కేటీఆర్ రాసిచ్చిందే
- కేటీఆర్‌ని నమ్ముకుంటే అల్లూ ఫ్యామిలీ రోడ్డున పడ్డట్లే
- తా ఆర్ట్స్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం
- మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్

హైదరాబాద్: మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో అల్లు అర్జున్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అల్లు అర్జున్ తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ కేటీఆర్ డైరెక్షన్‌లో నటిస్తున్నారని బాబా పసియుద్దిన్ విమర్శించారు.

మీడియా సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడిన స్క్రిప్ట్ కేటీఆర్ రాసిచ్చిందేనన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక అల్లు అర్జున్‌తో కేటీఆర్ టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. డ్రామారావు నాటకాలు ఎలా ఉంటాయో 20 ఏళ్ల పాటు తాను దగ్గరగా చూశానన్నారు. కేటీఆర్‌ని నమ్ముకుంటే అల్లూ ఫ్యామిలీ రోడ్డున పడ్డట్లేనన్నారు. ఈ ఎపిసోడ్‌ను పొలిటికల్ టర్న్ తిప్పింది బీఆర్ఎస్ నేతలని ఆరోపించారు.

అల్లు అర్జున్ రీల్ లైఫ్ లో మాత్రమే హీరో . రియల్ లైఫ్‌లో మాత్రం కాదన్నారు. ఆయనలో ఎంత మానవత్వం ఉందో ప్రజలందరికీ అర్థమవుతుందని తెలిపారు. అల్లు అర్జున్ తన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వంపై బురదజల్లితే ఊరుకోబోమని హెచ్చరించారు.



ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అల్లు అర్జున్ ఇంటిని ముట్టడిస్తామని బాబా ఫసియుద్దీన్ తెలిపారు. గీతా ఆర్ట్స్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామన్నారు. ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అల్లు అర్జున్ చెప్పడం సిగ్గుచేటన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా వాస్తవాలను ప్రజలకు తెలియజేశారన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ఎవరికైనా ఒకే న్యాయం ఉంటుందన్నారు. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌లో పశ్చాత్తాపం ఎక్కడా కనిపించలేదన్నారు.

## రేవంత్.. రేవతి చావులో నీ పాత్ర లేదా?

- ఏమైనా సైకోలాజికల్ ప్రాబ్లమ్ ఉందా?
- బెనిఫిట్స్ షోస్‌కి పర్మిషన్ ఇచ్చిందే నువ్వు.
- ముఖ్యమంత్రి ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వడు?
- బీఆర్ఎస్ నేతలు డాక్టర్ దాసోజు శ్రవణ్, పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్: అసెంబ్లీ అనేది పవిత్రమైన ప్రజాస్వామ్య దేవాలయం. న్యాయం, ధర్మం, రాజ్యాంగ నిబద్ధత ఉట్టిపడే విధంగా ఆదర్శవంతంగా ఉండాలి. ప్రజాస్వామ్య దేవాలయంలో నిలబడి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతు భరోసా అందక రుణమాఫీ కాకపోవడంతో అన్నమో రామచంద్ర అని రైతులు అంటున్నారు.

నిరుద్యోగ అంశం పైన చర్చ లేదు. బిసి లు, ఎస్ సి, ఎస్ టి లు అందరూ బాధపడుతున్న సమయం. అదానీ లాంటి దోపిడీదారుల పైన చర్చలేదు. గురుకులాలు విద్యార్థులు పైన లోతైన చర్చ లేదు. తాను చెప్పిందే వేదం అన్నట్టు రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. లగచర్ల అంశం పైన చర్చలేదు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఏమైనా చరమగీతం పాడారా ? కోర్ట్ లో ఉన్న విషయాలను అసెంబ్లీ లో చర్చ ఎలా చేస్తారు? అల్లు అర్జున్ పైన ఏ కుట్ర ఉందో తెలియడం లేదు. అల్లు అర్జున్‌ని లొంగదీసుకోవాలని చూస్తున్నారు. భార్య చనిపోయిన భర్త బాధ, బిడ్డ ఆసుపత్రిలో ఉన్న బాధను అర్థం చేసుకోగలం. ఒక్క రూపాయ ఎక్స్ గ్రేషియా ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడం లేదు రేవంత్ రెడ్డి చెప్పు.

అంత మొసలి కన్నీరు కారుస్తున్న ముఖ్యమంత్రి ఎక్స్ గ్రేషియా ఎందుకు ఇవ్వడు? ప్రైవేట్ ఫౌండేషన్ నుంచి కోమటిరెడ్డి సహాయం ఎలా ఇస్తారు? నువ్వు ఎందుకు ఇవ్వవు చెప్పు రేవంత్ రెడ్డి? రేవతి చావులో నీ పాత్ర లేదా? బెనిఫిట్స్ షోస్‌కి పర్మిషన్ ఇచ్చిందే నువ్వు.

రేవతి ప్రాణాలను కాపాడలేని వాడివినువ్వు. రేవంత్ రెడ్డి చట్టానికి విరుద్ధంగా మాట్లాడిండు.

గంట గంటన్నర సేపు మాట్లాడినవు అల్లు అర్జున్ అంశం, ఒక్క వ్యక్తిని తూలనాడడం కోసం సభలో మాట్లాడతావు. దీని



వలన కోటి వరకు ఖర్చు అవుతుంది. దురదృష్టకర సంఘటన అని చాలా హుందాగా చెప్పాడు అల్లు అర్జున్. ఆ కుటుంబాన్ని ఆదుకుంటానని చెప్పారు.

రూల్స్ కి విరుద్ధంగా చర్చ జరిపారు. సినిమా ఇండస్ట్రీని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? ఏమైనా సైకోలాజికల్ ప్రాబ్లమ్ ఉందా? అసెంబ్లీ లో పనికిరాని మాటలు ఎందుకు మాట్లాడుతున్నావు? లగ చర్ల విషయంలో తప్పుదారి పట్టిస్తున్నావు. ఫ్యూడిలిజంతో నడుస్తున్నావు రేవంత్ రెడ్డి. నువ్వు ఓడిపోయాన చోటనే నిన్ను గెలిపించిన బిడ్డలు రేవంత్ రెడ్డి.

రైతు బిడ్డలను జైలు పెట్టినావు. కోర్ట్‌లో ఉన్న అంశాన్ని నువ్వు ఎలా డిసైడ్ చేస్తావు, అసెంబ్లీలో ఎలా మాట్లాడాతావు? అన్ని అబద్దాలు ఆడుతున్నావు రేవంత్ రెడ్డి. అప్పుల విషయంలో కూడా సభలో అబద్దాలు ఆడుతున్నారు. ప్రజలను పక్కాదారి పట్టిస్తున్నారు, ప్రజాస్వామ్యన్ని గౌరవించు. కేటీఆర్ పైన ఫార్ములా ఈ రేస్ పైన కేసు పెట్టడం జరిగింది, దీని పైన చర్చ పెట్టండి అని కేటీఆర్ స్పీకర్ ని అడిగారు.

కానీ సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసు కోర్ట్‌లో ఉంది అని చర్చ చేయలేం అని చెప్పారు. లగ చర్ల, అల్లు అర్జున్ కేసు కోర్ట్ లో లేదా, మరి వీటిపైన ఎలా డిసైడ్ చేస్తావు? హైడ్రా విషయంలో ఒక్క బడా బాబుదైనా ఇల్లు కూల్చినవా రేవంత్ రెడ్డి?మళ్ళీ వెంటనే హైడ్రాకమిషనర్ కట్టిన ఇండ్లు కూలగొట్టం అంటాడు. అల్లు అర్జున్‌ని జైల్లో పెట్టిన ... కేటీఆర్‌ని పెట్టలేనా అని ఒక్క చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ నేత ఫయాజ్ కూడా పాల్గొన్నారు.

## అన్నదాతాలారా.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదిరించండి

- ఆంక్షలు..కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయండి
- ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టండి
- రైతన్నలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్: రైతుబంధు, రైతుభరోసా ఎగవేసేందుకు సిద్ధమవుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎక్కడికక్కడ నిలదీసి, ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆ మేరకు ఆయన రైతాంగానికి బహిరంగలేఖ రాశారు.

కేటీఆర్ బహిరంగలేఖ పూర్తి పాఠం ఇదీ.. శాసనసభలో రైతు భరోసాపైనా ఏమీ చెప్పకుండా..ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే..కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది.

అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది.ఇప్పుడు మేల్కొకపోతే భరోసా వుండదు. గోస మాత్రమే మిగులుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నది. అదే..గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు!

రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ.



22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను తిప్పికొట్టాలి. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు గల్లా పట్టి నిలదీయాలి.

నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటని మంత్రులను ఎమ్మెల్యేలను నిగ్గదీసి ప్రశ్నించాలి. రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలి. మౌనంగా వుంటే దగా పడతాం.

నోరు విప్పకుంటే అన్యాయమైపోతాం. సాధించుకున్న పెట్టుబడి హక్కు గంగలో కలిసిపోతుంది. మీతో కలిసి మేము నడుస్తాం. మీ ఆందోళనకు అండగా ఉంటాం. వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ గ్రామాల్లో దంచికొడదాం. కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి. రైతులకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ కబలిస్తుంటే చూస్తూ ఊరుకోం.





## కూటమి విజయంలో ఎన్నారైల పాత్ర ప్రశంసనీయం

- నెలరోజుల ముందే వచ్చి కష్టపడి పనిచేశారు
- మీ మేలు పార్టీ మరువదు
- మీ అందరి కృషితోనే బాబు సీఎం అయ్యారు
- దుబాయ్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు టి డి. జనార్ధన్

దుబాయ్: యుఏఇ ఎన్.ఆర్.ఐ. టీడీపీ ఆధ్వర్యంలో దుబాయ్ వేదికగా డిసెంబర్ 20 నుంచి 22 వరకు 3 రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు, ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు మరియు ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి. జనార్ధన్, తణుకు నియోజక వర్గ శాసన సభ్యులు అరుమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. దుబాయ్ లోని బిర్యానీమోర్ వేదికగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఇందులో ఎన్టీఆర్ టీడీపీ సభ్యులు, ఐక్య శెట్టి బలిజ సంఘం సభ్యులు, ఐక్య క్రిస్మస్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ... విదేశాలలో ఉంటూ కూడా స్వదేశం పట్ల అభిమానం చూపిస్తున్న ఎన్నారైల మాతృభూమి భక్తి గొప్పదన్నారు. క్రిందటేడాది జరిగిన ఎన్నికలలో నారాచంద్ర బాబు నాయుడిగారి విజయం కోసం యుఏఇ నుంచి, ఎందరో ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్ కొచ్చి నెల రోజులకు పైగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

అందరి సమష్టి కృషితోనే ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని, ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఎన్డీఏ భాగస్వామి పార్టీల అధినేతలు పవన్ కళ్యాణ్, పురందేశ్వరిలు పని చేస్తున్నారన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని, క్రీస్తు ప్రవచించిన శాంతి, కరుణ, సామరస్యంతోనే మానవాభివృద్ధి సాధ్యం అవుతుందని టి.డి. జనార్ధన్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాసన సభ్యులు అరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ఇక ఎన్నారై టీడీపీ నేతలు నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' వేడుకలలో భాగంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఆ సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ వెలువరించిన 'తారకరామం'



పుస్తకాన్ని టి.డి. జనార్ధన్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య నటుడు, రాజకీయ నాయకుడైన నందమూరి తారకరామారావు శతజయంతి సంవత్సరాన్ని క్రిందటేడాది ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఘనంగా జరుపుకున్నారని, ఎన్టీఆర్ సినీ ప్రస్థానం మొదలై 75 సంవత్సరాలైన సందర్భంగా ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్ని అన్ని చోట్ల జరుపుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఇవ్వడానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అంగీకరించిన విషయాన్ని టి.డి. జనార్ధన్ తెలియజేశారు.

ఈ వేడుకలలో పశ్చిమగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన టిడిపి యుఎన్ఐ అధ్యక్షుడు మోత్కురు విశ్వేశ్వరరావు, డాక్టర్ రవి , కోడి రాజాకిరణ్, పాడిపిరెడ్డి దాసు, డాక్టర్ ముక్క తులసి కుమార్, ఖాదర్ బాషా, సామ్యూల్ రత్నం, కుడుపూడి సత్య, కేత శెట్టి, జుత్తుగ శ్రీను, కోడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, డిసెంబర్ 2024

# క్రీడారంగానికి అధిక ప్రాధాన్యం

- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు
- రాజమండ్రి వేదికగా క్రీడారంగం అభివృద్ధి
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్లతో కలిసి కేవీకే పరిశీలన

**రాజమహేంద్రవరం:** ప్రభుత్వాలు మారినా క్రీడాప్రాధాన్యతలు మారకూడదనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు క్రీడారంగాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు.

రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి స్థానిక నాగులాచెరువులోని క్రీడావికాస కేంద్రాన్ని (స్టేడియం) ఆదివారం ఆయన సందర్శించారు. అసంపూర్తిగా నిలిచి పోయిన క్రీడావికాస కేంద్రాన్ని పరిశీలించి నిర్మాణ పనులపై డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులను ఆరా తీశారు. నిర్మాణం పనులు నిలిచిపోవడానికి కారణాలు తెలుసుకుని వెంటనే పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తొలుత రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హయాంలో టీడీపీ పాలనలో రాజమండ్రి నగరం నడిబొడ్డున ఆట స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రౌండులో పలు క్రీడలు నిర్వహించేలా సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేసి పునాదులు కూడా వేశారన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.

### మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంగా తయారుచేస్తాం: ఛైర్మన్ అనిమిని రవినాయుడు

నగరం నడిబొడ్డున ఉన్న స్టేడియంలో అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం పనులను పునఃప్రారంభించి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. 2016లో సీఎం చంద్రబాబు క్రీడా వికాస కేంద్రాలకు శంకుస్థాపనలు చేసి 80శాతం వరకూ పనులు పూర్తి చేశారన్నారు. గత వైసీపీ పాలనలో మాత్రం వీటిని పట్టించుకోకుండా వదిలేయడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని, అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రాన్ని త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు. రాజమండ్రి వేదికగా క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కేవీకేను త్వరితగతిన పూర్తిచేసి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్ క్రీడలు



నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, ప్రణాళికాబద్ధంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామన్నారు.

2027లో అమరావతిలో నేషనల్స్ నిర్వహించే దిశగా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అన్నారు. స్కూల్ స్థాయి నుంచే క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఆ దిశగా స్కూల్ గ్రౌండ్స్ ఏర్పాటుకు జీవోలు జారీ చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణాలను వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

రాజమండ్రి కేవీకే భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఖేలో ఇండియా ద్వారా నిధులు సమకూర్చి ఏపీ క్రీడారంగాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తామన్నారు. అనంతరం పలువురు కోచ్‌లు శాప్ ఛైర్మన్ కి వినతిపత్రాలు అందించి క్రీడాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి బురిడీ త్రిమూర్తులు, కోశాధికారి వి.శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎస్.నాగరాజు, ట్రెజరర్ ఎస్.వీరబాబు ఫుట్‌బాల్ జిల్లా సంఘ కార్యదర్శి ఎస్.గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి అధికారం వచ్చివుంటే పేర్ని నాని దొరే!

- 1999 ఎన్నికల అఫిడెవిట్, 2024 ఎన్నికల అఫిడెవిట్ లలో పేర్కొన్న పేర్ని ఆస్తుల విలువల లెక్కలు తేలాలి
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న డిమాండ్

**మంగళగిరి, మహానాడు:** వైసీపీ ప్రభుత్వం వచ్చిఉండివుంటే దర్జా దొంగ పేర్ని నాని గుట్టు రట్టయ్యేది కాదని దర్జాగా తిరగ గలిగేవారనిటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

పేదల బియ్యాన్ని పందికొక్కుల్లాగ తిన్న పేర్ని నానీని ఉరితీయాలి. పేర్ని నాని చెప్పేవన్నీ నీతులు దూరేది దొమ్మరి గుడిశెలు అనే చందాన ఆయన చేష్టలున్నాయి. పేర్ని నాని ప్రతి చిన్న విషయానికి మీడియా ముందుకొచ్చి కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరిని ఎవరిని బడితే వారిని ఇష్టానుసారంగా మాట్లాడేవారు. 187 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పందికొక్కుల్లా మేసేశారు. అమ్మేశారు. వేయింగ్ మిషన్ లో తేడా ఉందేమో అయినా నష్టం నేను కడుతున్నానంటూ కవరింగ్ ఇచ్చారు. పేర్ని నాని ఒక బియ్యపు దొంగ. ఇలాంటి దొంగల్ని ఎవరూ క్షమించకూడదు. ఇతనికి పేదలపై దయా, దాక్షిణ్యాలు లేవు. ఒక కోటి 70 లక్షలు ఎక్కడ నుంచి తెచ్చి డీడీ కట్టాడో తేలాలి.

ఒక దొంగ దొంగతనం చేసి నీ సొమ్ము నీకు ఇచ్చేస్తున్నా నంటే అతను దొంగ కాకుండా పోడు. పేర్నినాని దొరికిపోయిన దొంగ. ఇంత బతుకు బతికి ఇంటివెనుక చచ్చిన చందాన పేర్ని నాని బాగా బతికి ఇప్పుడు ఈ దొంగతనాలేమిటి? మాటకు ముందు, మాట తర్వాత మీడియా ముందుకు వచ్చే పేర్ని నాని ఇప్పుడు ఎందుకు రావడంలేదు? కాకినాడ పోర్టులో షిప్పులో బియ్యాన్ని ఆపినప్పుడు వచ్చి చిలకపలుకులు పలికాడు. సాక్షాత్తు లోక్ సభలో 2022 ఆగస్టు మూడోతేదిన పియూష్ గోయల్ దాదాపు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం దారి మళ్లిందని లోక్ సభలో చెప్పారు. ఈ విషయం క్వశ్చన్ నెంబర్ 248లో ఉందని గుర్తు చేస్తున్నాను. కరోనా సమయంలో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జగన్ అండ్ కో దారిమళ్లించింది. స్మగ్లింగ్ చేసిన బియ్యాన్ని ఆఫ్రికా లాంటి విదేశాలకు ఎగుమతి చేయడానికి కృష్ణపట్నం ఓడరేవును వాడుకున్నట్లు తేలింది.

జగన్ దొంగల ముఠాను తయారు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. ఆ బయట పడిన వాటిలో పేర్ని నాని దొంగతనం కూడా బయటపడింది. పేర్ని నాని భర్య జయసుధ పేరుతో బియ్యం గోడౌన్ ఉంది. అధికారులు తనిఖీకి వెళ్లగానే పేర్నినాని పారిపోయారు. ఏ తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారు? పేర్నినాని కుటుంబం, కొడుకు ఏమయ్యారో తెలియదు. 1999 ఎన్నికల్లో పేర్నినాని పోటీ చేసేటప్పుడు అఫిడెవిట్ లో పొందుపరచిన ఆస్తి ఎంత? అలాగే 2024ఎన్నికలప్పుడు అఫిడెవిట్ లో పొందుపరచిన ఆస్తి ఎంత? ఈ లెక్కలు తేలాలి. పేర్ని నాని పెద్ద అవినీతిపరుడు, బియ్యపు దొంగ. పేదల బియ్యాన్ని దొంగలించడానికి అతనికి మనసెలా ఒప్పిందో!. పేర్ని నానిలో మానవత్వం కరువైంది.




పేదల కోసం ప్రభుత్వాలు సబ్సిడీతో విడుదల చేసిన బియ్యంపై పేర్ని నాని కన్ను పడడం దారుణం. గొడౌన్లు కట్టించి, ఆ గొడౌన్లు ప్రభుత్వానికి అద్దెకిచ్చి ఆ గొడౌన్లలో ప్రభుత్వం ఇచ్చిన బియ్యం పెట్టి ఆ బియ్యాన్నే దొంగతనం చేశావు. ఢిల్లీలో ఒక అమ్మాయి అఘాయిత్యానికి గురైతే ఆరు నెలల్లోనే ఆమెకు న్యాయం జరిగినట్లుగానే పేర్ని నానికి కూడా ఆరు నెలల్లో శిక్ష పడాలి. ఒక ఎమ్మెల్యే, మంత్రిగా చేసిన వ్యక్తి ఇలా చేయొచ్చా? దొంగతనం చేసి పట్టుబడి ఒక కోటి 72 లక్షలు కట్టావంటే అది ఘోర తప్పిదం.

జోగి రమేష్ చేసిన అవినీతి కూడా బయటపడాలి. ప్రెస్ మీట్ లో జగన్ కు ఒక పక్క నాని, ఒక పక్క వంశీ కూర్చొని సుభాషితాలు పలికారు. వీరంతా చేసిన అవినీతిని బయట పెడతాం. చంద్రబాబు లాంటి సీఎం ఉంటే పని చేస్తే సక్రమంగా చేయి, లేకుంటే తప్పు కో అని చెబుతారు. జగన్ లాంటి దొంగ సీఎంలు ఉంటే ఇలాంటి దొంగలు జిల్లాకొకరు పుట్టుకొస్తారు.

జగన్ ఒక దొంగ... అతని వద్ద దొంగల ముఠా ఉంటుంది. ఈ దొంగల ముఠాలో పేర్ని నాని ఒకరు. దొంగతనాన్ని స్కామ్ అని పేరుతో పిలవడం సబబుకాదు, దొంగతనమనే అనాలి. పేదల నోటికాడి కూడు తీసేసిన పేర్ని నాని కుటుంబానికి శిక్ష పడాల్సిందేనని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు.



# ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం

- పారిశ్రామిక రంగానికి తొలి అడుగులు
- కుటీర పరిశ్రమల నుంచి కార్పొరేట్ స్థాయికి
- స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యసాధనకు కృషి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ సదస్సులో మంత్రి సుభాష్

**రామచంద్రపురం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామి కంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధన దిశగా కృషి చేసి ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.




రామచంద్రపురంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగింది.

తొలుత ఈ సమావేశాన్ని మంత్రి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావులు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్రపురం నియోజవర్గంలో చేపట్టిన సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుద్యోగం నిర్మూలించి, వారిలో ఆత్మ స్థైర్యం నింపేందుకు తొలిమెట్టు పడిందని అన్నారు.

స్వర్ణాంధ్ర సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ -2047 లక్ష్యంగా రాష్ట్రంలోనే మొదటి సారిగా ఈ అవగాహన సమావేశం రామచంద్రపురం నుంచి మొదలు పెట్టడం జరిగింది అన్నారు. కోనసీమ పరిశ్రమలు స్థాపించడానికి అనువైన ప్రాంతం అని, వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, MSME ల స్థాపనకు అనుకూలంగా ఉన్న ప్రాంతమని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే మా లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో MSMEల ద్వారా సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా రెండు సదుపాయం అందించి ప్రోత్స హిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. తానకు రాజకీయాలు కొత్త ఏమో కానీ, సేవా తత్వానికి, మానవత్వానికి మాత్రం



పాతవాడినేనని, గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నా మన్నారు. నన్ను నమ్మి గెలిపించిన రామచంద్రపురం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి వారి బాగు కోసం, వారు అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు.

రామచంద్రపురంలో ఉద్దండ నాయకులను కాదని నన్ను గెలిపించిన రామచంద్రపురం ప్రజలకు రుణపడి ఉంటాన న్నారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహకరించి, బ్యాంకు లోన్లు కూడా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పెట్టుబడిదారులను కూడా తీసుకొస్తాం... సంకల్పంతో రండి మీ బాధ్యత మేము తీసుకుంటాం.. పరిశ్రమలు స్థాపిద్దాం అని భరోసా ఇచ్చారు . జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమను అభివృద్ధి చేసేందుకు మంత్రి సుభాష్ తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త ను తయారు చేసే ప్రక్రియలో తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు.%MSME అవగాహన కోసం రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్ర పురంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ఆనందకర మన్నారు. తన జిల్లా ప్రజలకు మేలు చేయాలని మంత్రి సుభాష్ ఆరాటపడుతుంటారని అన్నారు.

గతంలో ఉన్న ఈసీ ఆఫ్ డూయింగ్‌ని కూటమి ప్రభుత్వం స్పీడ్ అప్ డూయింగ్‌గా మార్చి వేగవంతంగా సేవలు అందేలా కృషి చేస్తుందన్నారు. కోనసీమ జిల్లాలో యువత ఉత్సాహంతో ఉన్నారని వారికి చేయూతనిస్తే ముందుకు దూసుకుపోతారన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనారాయణరావు మాట్లాడుతూ జిల్లాకే తల మానికంగా నిరుద్యోగులైన యువతీ,యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామీకరణ విధానం, ప్రభుత్వం అందించే స్కీములు, కోసం అవగాహన కల్పించడం పట్ల మంత్రి సుభాష్ చర్యలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు.

ఈ సమావేశంలో వైద్యులు ఆశ్లేష, కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, ఆర్డిఓ అఖిల, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్, వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష రావు, తహసిల్దార్ ఎం సావిత్రి, ప్రముఖ వైద్యురాలు ఆశ్లేష, కూటమి నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రతనాల సీమలో పర్యాటకం అభివృద్ధి చేస్తాం

- మంత్రి కందుల దుర్గేష్

**కడప, మహానాడు:** రాబోయే ఐదేళ్ల కాలంలో రాయల సీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కడప పట్టణంలోని మేడా కల్యాణ మండపంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కాపు, బలిజ, ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి, విశిష్ట అతిథిగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. రాయలు ఏలిన రతనాలసీమలో పర్యాటకాన్ని వృద్ధి చెందించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటి కాలం చెరువులు, బావులు, అవశేషాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

ప్రత్యేకించి గండికోట, సిద్ధవటం లాంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరలోనే సూర్యలంకను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు.




కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, కాపు కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ తనయుడు నాగరాజు, బలిజ సంఘం నేతలు హరిప్రసాద్, శ్రీనివాసులు, రాయలసీమ నేతలు ఏ. శ్రీనివాసులు, నాగేంద్ర, దుర్గా మల్లికార్జున్, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కృష్ణ, కాపు జేఏసీ కన్వీనర్ దాసరి రాము, చిత్తూరు జిల్లా మహిళా నేత కీర్తన, అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన కాపు, బలిజ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

- మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

**ఇబ్రహీంపట్నం, మహానాడు:**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దానికి అనుగుణంగా సీఎం చంద్రబాబు వడివడిగా అడుగులు వేస్తున్నారని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీం పట్నంలోని స్వర్ణ కన్వెన్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), వి.హెచ్.ఎస్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 25 పైగా కంపెనీలు పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శిక్షణనిచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్న విహెచ్ఎస్ యాజమాన్యాన్ని అభినందించారు. త్వరలోనే మైలవరంలో కూడా మరో జాబ్ మేళా నిర్వహిస్తారని



పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంతో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఆరు మాసాల్లో ఈ ప్రాంతంలో భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దీన్ని ఈ ప్రాంత ప్రజలు, ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

6
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, డిసెంబర్ 2024



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో 31 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 31 లక్షల 91 వేల 665 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు.

## రాయచోటిలో కాల్పుల కలకలం

**అన్నమయ్య, మహానాడు:** జిల్లాలో కాల్పులు కలకలం సృష్టించాయి. రాయచోటి మండలం, మాధవరంలో ఆదివారం ఉదయం దుండగులు ఇద్దరు వ్యాపారులపై తుపాకీతో కాల్పులు జరిపారు. తీవ్ర గాయాల పాలైన వారిని స్థానికులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# రాక్షస పాలన నుంచి ఏపీకి విముక్తి కలిగింది

- చంద్రబాబు పాలనలో ప్రజలకు అన్నీ మంచిరోజులే
- ముఖ్యమంత్రి భార్యగా కాదు.. టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా
- ప్రతి మూడు నెలలకూ కుప్పం వస్తా.. మీకు అండగా ఉంటా
- మహిళలు ఒక శక్తిగా ఎదగాలన్నదే నా కోరిక
- మహిళల ఆర్థిక స్వావలంబనకు అన్ని చర్యలు తీసుకుంటాం
- 4వ రోజు కుప్పం పర్యటనలో మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి

**కుప్పం, మహానాడు:** నిత్యం ప్రజల గురించే తపించే చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. ఐదేళ్ల రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగో రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రామకుప్పం మండలంలోని చల్దిగానిపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పలమనేరు నియోజవర్గం వి. కోటలో హెరిటేజ్ సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రతి మూడు నెలలకూ కుప్పం వస్తా...

మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడే నేను మీకు చెప్పాను... కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధి పనులను దగ్గరుండి చూసుంటానని. మీకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం నా బాధ్యత. అటు మంగళగిరిపై నారా లోకేష్, ఇక్కడ కుప్పం అభివృద్ధిపై నేనూ ఫోకస్ చేశాం. చంద్రబాబు పదేపదే మీ గురించి చెబుతున్నారు. ప్రతి రోజూ కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు మీద అక్కసుతో కుప్పంలో అభివృద్ధి అన్న మాట వినబడకుండా చేసింది. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబు 40 పథకాలు తెచ్చారు. ప్రతి గ్రామానికి రహదారులు, డ్రైనేజ్, అందరికీ సొంత ఇళ్లు , ఉపాధి కల్పన సహా అన్నింటిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాం. కుప్పం నుంచి ఇకపై వలసలు కూడా ఉండవు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ సహా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. మీకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఎవరూ ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు.

### మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలి

నేను నాలుగు రోజులుగా ప్రతి మీటింగ్ లో నూ మహిళల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాను. స్త్రీలు శక్తిమంతులు. మగవారిని మించి పనిచేయగలరు. నేను ఇది చేయలేను అనే భయం లేకుండా ముందడుగు వేయాలి. అప్పుడే అద్భుతాలు సాధించగలరు. చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రా సంఘాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేం కూడా మహిళల ఆర్థిక స్వావలంబనకు పాటుబడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. కుప్పం పరిధిలో పెద్ద పరిశ్రమలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు కూడా రాబోతున్నాయి. వాటిలో పని చేయడం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పుడు, నా నిజం గెలవాలి యాత్ర సమయంలోనూ రాష్ట్రమంతటా మహిళలు నాకు అండగా నిలిచారు. నాకు కొండంత ధైర్యాన్నిచ్చి నాలో స్ఫూర్తిని నింపారు. మీరుణం తీర్చుకోలేం. మీకు అభివృద్ధి ఫలాలు అందేలా చేయడమే మేం చేయగలం.

### కక్షతో వాటర్ ప్లాంట్ మూసేశారు

పలమనేరు నియోజకవర్గం వి.కోటలో హెరిటేజ్ వాటర్ ప్లాంట్‌ను గత ప్రభుత్వం కక్షపూరితంగా మూసివేసింది. రామచంద్రనాయుడు సహకారంతో ఇప్పుడు మళ్లీ హెరిటేజ్ సహకారంతో ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ ను పునఃప్రారం భించుకోవడం ఆనందంగా ఉంది. ఈ ప్లాంట్ వల్ల 500 మందికి మంచినీరు అందుతుంది.

రామకుప్పం మండలం చల్దిగానిపల్లి రహదారి పక్కన భువనేశ్వరిని కలవడం కోసం టీడీపీ మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చారు. వారంతా పసుపు రంగు చీరలు ధరించి జై తెలుగు దేశం అని రాసి ఉన్న కళ్లజోళ్లు పెట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని చూడగానే భువనేశ్వరి కారు దిగి ఆప్యాయంగా పలకరించారు. వారు ఇచ్చిన చీర, పసుపు కుంకుమను స్వీకరించారు.


















## రాజకీయాలకు అతీతంగా గ్రామ దేవతల ఉత్సవాలు

- ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మహానాడు:** రాజకీయాలకు అతీతంగా గ్రామ దేవతల ఉత్సవాలు జరగాలని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. అనపర్తి వీరుళ్ళమ్మ అమ్మవారి జాతరకు ఆదివారం రాట వేసిన శుభకార్యానికి హాజరై, మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా అనపర్తిలో జరిగే వీరుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి రాట వేశామని, గ్రామ దేవతలు భారతీయ సంస్కృతికి ప్రతీకలన్నారు. పూర్వకాలంలో అనేక వర్గాల మధ్య వైరుధ్యాలు, కులమతాల మధ్య విద్వేషాలు ఉండటం, పొట్టి శ్రీరాములు వంటి వారు దళితులకు ఆలయప్రవేశం కల్పించాలని నిరాహార దీక్షలు చేశారన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో అందరూ కలిసికట్టుగా నడవాలనే ఉద్దేశ్యంతో, ప్రజల మధ్య వైరుద్ధ్యాలను రూపు మాపాలనే ఉద్దేశ్యంతో గ్రామ దేవతల ఉత్సవాలను ఏర్పాటు చేశారని తెలిపారు. మిగిలిన దేవతల ఆలయాల గర్భాలయాల లోకి



భక్తుల ప్రవేశం ఉండదు కానీ గ్రామదేవతల ఆలయాల గర్భాలయంలోకి ప్రవేశించి అమ్మవార్ల విగ్రహాలను స్పృశించే అవకాశం కల్పించారన్నారు.

గత ఐదేళ్ళుగా అనపర్తి నియోజకవర్గంలో ఏ ఆలయానికి కూడా ప్రతిపక్ష పార్టీ నాయకులను రాకూడదు అనే దుష్టరాజకీయం నాటి పాలకులు చేయడంతో ప్రజలలో అనేక అపోహలు ఏర్పడ్డాయి.

విధిలేని పరిస్దితులలో ఉత్సవ కమిటీలు కూడా వారి ఆజ్ఞలకు తలవంచాయన్నారు. ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేదొక్కటే.. ఇక్కడ రాజకీయాలకు గాని కులమతాలకు గాని అతీతంగా అమ్మవారి ఉత్సవం జరగాలి. అందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు.



## త్వరలో మీ అరాచకాలు బయట పెడతాం

- వైసీపీ నేతలకు కూటమి నేతల హెచ్చరిక

**వినుకొండ, మహానాడు:** ఐదేళ్ల రౌడీయిజం, హత్యలు, సెటిల్‌మెంట్‌లతో వినుకొండలో భయోత్పాతం సృష్టించిన వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని తెలుగుదేశం, భాజపా, జనసేన నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు వారు ఆదివారం మీడియాతో మాట్లాడారు. అరాచకాలపై త్వరలోనే సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

వినుకొండలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వినుకొండలో జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి యార్లగడ్డ లెనిన్, జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్‌ఖాన్ వైసీపీ విమర్శలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ లెనిన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

## సేవకు ప్రతి రూపం ఆర్యవైశ్యులు

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులని, ఆర్యవైశ్యులకు ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా నన్ను డైరెక్ట్‌గా సంప్రదిస్తే ఖచ్చితంగా వారి అవసరాలు తీర్చే దానిలో ముందుంటానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు పట్టణంలో గోశాలలో మూడు ఆర్యవైశ్య సంఘాల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముందుగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా నా అండదండలు ఉంటాయన్నారు. ఆతుకూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షులు మాశెట్టి సాత్విక్ రామ్, తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, డిసెంబర్ 2024

## రేషన్ బియ్యం కేసు... తండ్రీకొడుకులకు నోటీసులు!

**మచిలీపట్నం, మహానాడు:** మాజీ మంత్రి పేర్ని నాని, అతని కుమారుడు పేర్ని కిట్టుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.



పేర్ని నానికి చెందిన గోడౌన్ లో రేషన్ బియ్యం కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తండ్రీకొడుకులకు నోటీసులు జారీ చేశారు. పోలీసులు వారి ఇంటికి వెళ్ళగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవటంతో ఇంటి తలుపులకు నోటీసులు అంటించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కేసు దర్యాప్తుకు సహకరించాలని ఆ నోటీసుల్లో కోరారు. మధ్యాహ్నం రెండు గంటల లోపు స్టేషన్ కు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలని, అందుబాటులో ఉన్న రికార్డులు ఇవ్వాలని పోలీసులు అందులో పేర్కొన్నారు. మరోపక్క నిందితులు జయసుధ, పీఏ మానస తేజ కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు. ఏ2 మానస తేజ కుటుంబ సభ్యులను స్టేషన్ కు పిలిచి పోలీసులు విచారిస్తున్నారు.



## కక్ష కన్నా క్షమాభిక్ష గొప్పది

● **కొల్లిపర సెమీ క్రిస్మస్ వేడుకల్లో పెమ్మసాని**

**కొల్లిపర, మహానాడు:** మండల కేంద్రంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాస్టర్ ఈమని మోహన్ రావు ప్రార్ధనలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు, ఇతరులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ "కత్తి కన్నా కరుణ గొప్పది కక్ష కన్నా క్షమాబిక్ష గొప్పది.. ప్రేమ, కరుణా మూర్తీభవించిన కొల్లిపర క్రైస్తవ సోదర సోదరీమణులకు వందనం. మేము చిన్నతనంలో రావిపాడు లోని ఒక క్రైస్తవ మిషనరీ స్కూల్లో చదువుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మతసామరస్యం పాటిస్తూ, కలిసి మెలిసి జీవించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మండల పార్టీ నాయకులు చిన్నకోటిరెడ్డి, వంగా సాంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు పట్టణంలోని ప్రతి డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా మెడికల్ టెస్టు చేయించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి జకీర్ ఆధ్వర్యంలో రెయిన్బో హాస్పటల్ సౌజన్యంతో కోటమట లోని షాది మంజల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు.

## పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తాం

● **ఎమ్మెల్యే అరవింద బాబు**

**నరసరావుపేట, మహానాడు:** పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే నియోజక వర్గ



నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్, జనసేన నాయకులు షేక్ అద్రుఫ్, సీపీఐ నాయకులు కాసారాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, బీసీ నేత బాడుగల శ్రీనివాసరావు పాల్గొ న్నారు. ఐ న్యూస్ నాగరాజు, వార్త జగన్మోహన్ రెడ్డి, ప్రజాశక్తి బుచ్చిబాబు, అప్పారావు, శివ, తదితరులు కొత్త కమిటీకి ఎన్నికయ్యారు.



సాతులూరి విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆత్మీయ ఆహ్వానం అందులో భాగంగా చంద్ర హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం జడ్పీ హైస్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట నియోజకవర్గం శాసన సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, బీజేపీ కన్వీనర్ రామకృష్ణ, చంద్ర హాస్పిటల్, డాక్టర్ శరత్ చంద్ర, హైకోర్టు అడ్వకేట్ నర్ర శ్రీనివాసరావు సాతులూరు సర్పంచ్ శోభారాణి, మండల అధ్యక్షుడు బండారపల్లి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ఎయిడ్స్ వ్యాక్సిన్ వచ్చేసింది. 100% సక్సెస్ లేనాకాపవిర్ అనే డ్రగ్ తో ఏడాదికి 2 టీకాలు వేయడం ద్వారా ఎయిడ్స్ ను నివారించ వచ్చని తెలిసింది. 5 వేల మంది మహిళలపై నిర్వహించిన క్రిమికల్ ట్రైల్స్లో 100% ప్రభావంతంగా పనిచేసినట్టు వెల్లడయింది. ఇది ఎయిడ్స్ నివారణలో కీలక మలుపుని గిలియట్ కంపెనీ తెలిపింది. ఇప్పటికీ అమెరికా, కెనడా, ఐరోపా దేశాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో వచ్చింది.**




## హాస్టల్లోనే ఫార్మసీ విద్యార్థిని ప్రసవం

**గుంటూరు, మహానాడు:** గుంటూరు కలెక్టర్, ఎస్పీ ఆఫీస్ కు కూత వేటు దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలో 19 ఏళ్ల ఫార్మసీ విద్యార్థిని ఆడబిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రకాశం జిల్లాకు దర్శికి చెందిన విద్యార్థిని హాస్టల్లోనే ప్రసవించడంతో అధికారులు జీజీహెచ్ కి తరలించారు. ఈ ఘటనపై కలెక్టర్ నాగలక్ష్మి హెచ్ డబ్ల్యూ ఓ జయప్రదను సస్పెండ్ చేశారు. విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. సమీప బంధువు ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది.





యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని మానవాళి గ్రహించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు 28వ డివిజన్ సంతోష్ నగర్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



తెలుగుదేశం పార్టీ(టీడీపీ) బెంగళూరు ఫోరం సభ్యులు నారా భువనేశ్వరిని బెంగుళూరు విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## సాంస్కృతిక పునర్వికాసం అవసరం

● **అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ**

**గుంటూరు, మహానాడు:** భారత సమాజంలో సాంస్కృతిక పునర్జీవనం, పునర్వికాసం నేడు ఎంతైనా అవసరం ఉందని అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకోబోతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి జనచైతన్య వేదిక హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కులాలు, మతాలు, అసమానతలు, విద్వేషాలు లేని సమాజాన్ని సాధించుకున్న రోజున గురజాడ, శ్రీశ్రీ, గుర్రం జాషువా ల సాహిత్యం చదివే అవసరం ఉండదన్నారు. ప్రజలు పఠనా శక్తిని పెంచుకోవాలని, అద్భుతమైన తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ 50 సంవత్సరాలుగా అందిస్తున్న సాహిత్యం సమాజ మలుపులో కీలక పాత్ర పోషించిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ కథా ప్రేమికుడని, నిర్మోహమాట విమర్శకులని అన్నారు. హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రసంగిస్తూ సాహిత్యానికి రచ్చబండ, వేల మిత్రులకు అండ, మా పెనుగొండ అని వారి సాహితీ సేవలను కొనియాడారు. మాజీ శాసన సభ్యుడు లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ వి.సింగారావు, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, కాట్రగడ్డ దయానంద్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.చలపతి రావు, రచయిత సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, సీనియర్ న్యాయవాది గూడవల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.





నరసరావుపేట లోని బస్టాండ్ సమీప ప్రాంతంలో డి మార్ట్ దగ్గర అకస్మాత్తుగా పడిపోయిన ప్రయాణికున్ని అటుగా వెళుతున్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు చూశారు. వెంటనే కారులోంచి దిగి ఆయన వద్దకు వెళ్లి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ తరలించి మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యేను పలువురు ప్రశంసించారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగానే ఆదివారం పట్టణంలోని విద్యాకేంద్రం కాలేజ్ వద్ద జాబ్ మేళా ఏర్పాటు చేశారు. యువతీయువకులు హాజరయ్యారు.

## స్ఫూర్తి ప్రదాత శ్రీనివాస రామానుజం

● **ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు**


**శ్రీకాకుళం, మహానాడు:** సమాజానికి స్ఫూర్తి ప్రదాత గణితం శాస్త్రవేత్త శ్రీనివాస రామానూజమని గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ఐ




క్యూ ఏ సి, గణిత విభాగం సంయుక్తంగా ఆదివారం కళాశాలలో నిర్వహించిన శ్రీనివాస రామానుజం జయంతి సభలో అయన ముఖ్య వక్త గా మాట్లాడారు. గొప్ప వ్యక్తుల జయంతి కార్యక్రమాల నుంచి విద్యార్థులు నేర్చుకొని జీవితాలను గొప్పగా తీర్చిదిద్దు కోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గడచిన సెమిస్టర్స్ లో కాలేజీ ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ముందుగా జ్యోతి ని వెలిగించి కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డాక్టర్ మార్తండా కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కేవీవీ సత్యన్నారాయణ, కెప్టెన్ మహేష్, బాల సుందర్, రాజకుమార్, బాలాజీ, సీతారామ్మూర్తి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్మహల్ రికార్డును బద్దలుకొట్టిన
# అయోధ్య మందిరం

**లక్నో:** తాజ్మహల్ రికార్డును అయోధ్య రామ మందిరం బద్దలుకొట్టింది. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు13.55 కోట్ల మంది భారతీయులు అయోధ్యను సందర్శించినట్టు ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. వీరితో పాటు 3,153 మంది విదేశీ పర్యాటకులు అయోధ్య సందర్శించారని, తాజ్ మహల్ను దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులు కలిపి 12.51 కోట్ల మంది సందర్శించినట్టు వెల్లడించింది. కేవలం తొమ్మిదినెలల్లోనే తాజ్మహల్ రికార్డును అయోధ్య రామ మందిరం అధిగమించినట్టు యూపీ సర్కార్ స్పష్టం చేసింది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 23, డిసెంబర్ 2024

# 'గేమ్ చేంజర్'తో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు : సుకుమార్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' జనవరి 10న విడుదల కాబోతోంది. సంక్రాంతికి



రాబోతోన్న ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. ఈ మూవీలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'శంకర్ చేసిన స్నేహితుడు సినిమాకు గెస్టుగా వెళ్లాను.

ఆ టైంలో ఆయనతో మాట్లాడేందుకు కూడా చాలా టెన్షన్ పడ్డాను. నాతో కాకపోయినా ఎవరితో అయినా సరే ఓ తెలుగు సినిమా చేయండని అడుగుదామని కూడా అడగలేకపోయాను. కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా.. క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ అలా.. డైరెక్టర్లకే డైరెక్టర్ ఆయన. అలాంటి శంకర్ తో పని చేయడం నా అదృష్టం. నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. అలాంటి సుకుమార్ మా ఈవెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజుతో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# వన్ ఇయర్ సెలబ్రేషన్స్ "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్"

రెబెల్ స్టార్ ప్రభాస్ సెన్సేషనల్ మూవీ "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటోంది. ఈ సినిమా గతేడాది డిసెంబర్ 22న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైంది. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద దాదాపు 700 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది. ఈ సినిమా కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్ల వసూళ్ల క్లబ్ లో చేరడం విశేషం. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా 300 రోజులు కంటిన్యూగా ట్రెండింగ్ లో కొనసాగి కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ప్రభాస్ చేసిన భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఓవరాల్ పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, ఛరిష్మా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" రిలీజై ఏడాది పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో ఈ సినిమా పోస్టర్స్ సందడి చేస్తున్నాయి. "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించారు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. హెూంబలే ఫిలింస్ బ్యానర్ లో నిర్మాత విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించగా..భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించారు. ప్రస్తుతం "సలార్ 2, శౌర్యంగపర్వ" చిత్రీకరణ జరుపుకుంటోంది.



# ఘనంగా 'మర్రిచెట్టు కింద మనోళ్ళు' ప్రారంభోత్సవం

శ్రీ నారసింహ చిత్రాలయ బ్యానర్‌పై నరేష్ వర్మ ముద్దం దర్శకత్వంలో, ప్రమోద్ దేవా, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ హీరోహీరోయిన్లుగా "మర్రిచెట్టు కింద మనోళ్ళు"



మూవీ సారథి స్టూడియోలో పూజ కార్యక్రమంతో ప్రారంభమైంది. సీనియర్ నటుడు బాబు మోహన్ నటీనటులపై క్లాప్ కొట్టారు. ఆర్టిస్టు నాగ మహేష్. కెమెరా స్విఛాన్ చేశారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలించాంబర్ అధ్యక్షులు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, టీ ఎం ఏ ఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగూర్ చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ.. "బ్యానర్, టైటిల్, డైరెక్టర్.. ఇలా ఈ సినిమాకు అన్నీ పవర్ ఫుల్‌గానే ఉన్నాయి. బ్యానర్ నారసింహుడి పవర్‌ఫుల్ రూపాన్ని చూపించడం సినిమాపై పాజిటివ్ పెంచుతుంది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు" చాలా మంచి టైటిల్. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమా మంచి హిట్ అవుతుందని నమ్మకం ఉంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్." అని అన్నారు. దర్శకుడు నరేష్ వర్మ ముద్దం మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరిని అలరించే విధంగా ఒక మంచి సబ్జెక్టుతో చేస్తున్న చిత్రమిది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు" టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రారంభానికి ముందే ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. ఈ సినిమాను సపోర్టు చేసి, ఆదరించాలని అందరిని కోరుకుంటున్నాను." అని అన్నారు.

# రేవంత్ సర్కార్ వర్సెస్ టాలీవుడ్

## ఏడాదిలో ఆరు వివాదాలు!

2024లో ఎన్నో వింతలు విశేషాలు, ఆశ్చకర సంఘటనలు, ఊహించని పరిణామాలు జరిగాయి. ముఖ్యంగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తన మార్క్ చూపించారు. మార్పు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనా విధానంలో ఎన్నో మార్పులు తెచ్చారు. గత ఏడాదిగా తెలంగాణ ప్రభుత్వం వర్సెస్ టాలీవుడ్ అన్నట్లుగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌తో మొదలైన



వివాదాలు.. అల్లు అర్జున్ అరెస్టుతో పాటు బాలకృష్ణ ఇంటికి జీహెచ్ఎంసీ మార్కింగ్ వంటి ఘటనలు చర్చనీయాంశమయ్యాయి.

### హైడ్రా నుంచి మొదలు

మొదటగా సీఎం రేవంత్ హైడ్రా ప్రవేశ పెట్టి అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరినీ ఒకేలా చూశారు. హైడ్రా పేరుతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ హైడ్రా బాదితుల్లో సినీ ఇండస్ట్రీ నుంచి అక్కినేని నాగార్జున ఒకరు. మొదట్లోనే హైడ్రా పేరుతో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను నేలమట్టం చేసి సంచలనం సృష్టించారు.

మాదాపూర్ లోని ఒక చెరువును కబ్జా చేసి నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమంగా నిర్మించారని హైడ్రా అధికారులు గుర్తించారు. దీంతో బుల్డోజర్‌ను మొదటిగా నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ పైకి పంపించి దాన్ని నేలమట్టం చేశారు. దీంతో నాగార్జున కోర్టు మెట్లు ఎక్కినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను కొందరు సమర్ధించారు. సీఎం అంటే ఇలానే ఉండాలి అంటూ పొగడ్తలు కురిపించారు. ఇక హైడ్రాతో షాక్ తిన్న నాగార్జునకు కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు అక్కినేని కుటుంబంలో నిద్రలేని రాత్రులకు కారణం అయ్యాయి.

### అక్కినేని ఫ్యామిలీపై మంత్రి సురేఖ సంచలన ఆరోపణలు

నాగ చైతన్య – సమంత విడిపోవడానికి కేటీఆరే కారణం అంటూ మంత్రి సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. గతంలో కేటీఆర్–నాగార్జున మధ్య ఒక డీలింగ్ కుదిరిందన్నారు. ఎన్ కన్వెన్షన్ జోలికి రాకుండా ఉండాలంటే సమంతను తన దగ్గరకు పంపాలని కేటీఆర్ నాగార్జునతో చెప్పారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో నాగార్జున.. సమంతను కేటీఆర్ దగ్గరకు పంపించే ప్రయత్నం చేశారని.. దీనికి ఒప్పుకోకపోవడంతోనే సమంతను ఇంటిలోనుంచి బయటకు పంపించేశారని మంత్రి సురేఖ ఘోరమైన ఆరోపణలు చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఒక మంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమంటూ సినీ ఇండస్ట్రీ ప్రముఖులు ఖండించారు. వెంటనే మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పాలంటూ పలువురు డిమాండ్ చేశారు.

### కోర్టుకు నాగార్జున

దీంతో సమంతకు.. మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పింది. మరోవైపు నాగార్జు, కేటీఆర్ వేరు వేరుగా ఆమెపై పరువునష్టం దావా వేశారు. ఒక మంత్రి స్థాయిలో ఉండి సురేఖ తన ఫ్యామిలీపై తీవ్ర ఆరోపణలు చేశారని నాగార్జున కోర్టులో ఆవేదన చెందారు. సమాజంలో తమ ఫ్యామిలీకి ఎంతో పరువు ప్రతిష్ట ఉందన్నారు. ఆమె వ్యాఖ్యలతో వాటికి భంగం కలిగిందని భావోద్వేగానికి గురయ్యారు. దీంతో కోర్టు





ఆమెకు వార్నింగ్ ఇచ్చింది. ఇంకెప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయరాదని కోర్టు పేర్కొంది. మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె ఆరోపణల వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

### ఎన్టీఆర్ 'దేవర' ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నో పర్మిషన్

దీని అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇండస్ట్రీలోని స్టార్ హీరో సినిమాకు భారీ షాక్ ఇచ్చింది. జూ. ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాకు ఊహించని దెబ్బ కొట్టింది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ఊహించని రీతిలో రద్దయింది. ముందుగా ఈ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు పర్మిషన్ కోరితే ప్రభుత్వం నిరాకరించింది. దీంతో హైదరాబాద్‌లోని నోవాటెల్ హెూటల్‌లో ఈవెంట్ నిర్వహించగా జనం భారీగా తరలి రావడంతో హెూటల్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు తారఖ్ ఫ్యాన్స్‌పై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో ప్రభుత్వం తీరుపై ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అల్లు అర్జున్‌పై కేసు నమోదు

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్స్‌లో భారీ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ప్రీమియర్ చూసేందుకు బన్నీ రావడంతో ఫ్యాన్స్ అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో తొక్కిసలాట జరగగా.. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పిటల్ పాలయ్యాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే బన్నీని పోలీసులు రీసెంట్‌గా అరెస్టు చేశారు. అక్కడితో ఆగకుండా కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన నాంపల్లి కోర్టు బన్నీకి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో బన్నీని చంచల్ గూడ జైలుకు తరలించారు. అదే సమయంలో హైకోర్టు ఈ కేసును విచారించి బన్నీకి 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక ఇలా వెళ్లి అలా వచ్చేస్తాడనుకున్న బన్నీకి అక్కడ కూడా షాక్ తగిలింది. కోర్టు ఆదేశాలు తమకు ఇంకా అందలేదని జైలు అధికారులు రాత్రంతా బన్నీని జైల్లోనే పెట్టారు. ఇది మరింత సంచలనం అయింది. రాత్రంతా బన్నీ జైల్లో కిందనే పడుకున్నడని వార్తలు వచ్చాయి. మరుసటి రోజు బన్నీ బయటకొచ్చాడు.

### బాలకృష్ణకు రేవంత్ సర్కార్ షాక్

సీఎం రేవంత్ రెడ్డి నెక్స్ట్ టార్గెట్ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్డు విస్తరణలో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ సమీపంలో ఉన్న బాలయ్య నివాసానికి ముంపు పొంచి ఉంది. ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 45లోని బాలకృష్ణ ఇంటికి 6 అడుగుల మేర జీహెచ్ఎంసీ అధికారులు మార్కింగ్ వేశారు. దీంతో బాలయ్య ఇంటికి సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు 6 అడుగుల మేర నేలమట్టం చేయనున్నారన్న ప్రచారం జోరుగా సగుతోంది. బాలకృష్ణ – సీఎం రేవంత్ రెడ్డి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ ఏడాది హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవానికి సీఎం



రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సీఎం కాకముందు ఓ సినిమా ఫంక్షన్లోనూ బాలయ్యపై రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో బాలయ్య విషయంలో రేవంత్ సర్కార్ వ్యవహారం ఎలా ఉండబోతుందనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది.

### నాగార్జున నుంచి బన్నీ అరెస్ట్ వరకు.. సర్కార్ వ్యూహం ఇదేనా..?

రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు చూస్తుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్సెస్ టాలీవుడ్‌గా పరిస్థితులు



మారిపోతున్నట్టు కనిపిస్తోంది. హైడ్రా ప్రారంభించిన మొదట్లోనే.. అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చేయటం దగ్గరి నుంచి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయటం వరకు రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలన్నింటిపై సినీ అభిమానులు పోస్ట్ మార్టమ్ మొదలుపెట్టేశారు. అయితే.. టాలీవుడ్‌పై రేవంత్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో సర్కారుకు మైలేజీ వస్తుందా.. డ్యామేజీ జరుగుతుందా అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144